بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7
సంచిక : 15
వార్షిక చందా 575/-రూ॥

14 ఏప్రిల్, 2022 క్రీ, శ. 12 రమజాన్ 1443 హి, ఖ. 14 షహాదత్, 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا
كُتِبَ عَلَيۡکُمُ الصِّيَامُ
كَمَا كُتِبَ عَلَى الَّذِيۡنَ
مِنۡ قَبۡلِکُمۡ لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ

**అనువాదం:** ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది. **(బఖరహ్ :184).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

యుక్రేయిన్‌పై యుద్ధం ప్రారంభించడం చాలా దురదృష్ట కరం. పరిస్థితులు చాలా తీవ్ర రూపాన్ని దాల్చుతున్నాయి.

నేను ప్రపంచంలోని అగ్రరాజ్యాలను హెచ్చరిస్తూనే వచ్చారు. వారికి చరిత్రను గూర్చి, ప్రత్యేకించి 20వ శతాబ్ధములో సంభవించినటు వంటి రెండు వినాశన కార ప్రపపంచ యుద్దాలను గూర్చి గుణపాఠం నేర్చుకోవాలని సూచించాను.

రష్యా, నాటో మరియు అగ్రరాజ్యాలన్నింటికి నేను తెల్పునదేమనగా, వారు మానవ జీవన మనుగడ కోసం ఈ యుద్ధాన్ని ఆపడానికి అన్ని రకాలుగా ప్రయత్నించాలి. రాయబార చర్చల ద్వారా శాంతియుత మార్గాలను అన్వేషించండి.

రష్యా మరియు యుక్రేయిన్‌ల యుద్ధ వాతవరణంపై అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి సందేశం.

అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం ఇమాం (నాయకులు) హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు రష్యా మరియు యుక్రేయిన్‌ల నేడు నెలకొన్న యుద్ధ పరిస్థితులను ఈ విధముగా తెల్పినారు.

గత కొన్ని సంవత్సరాలుగా నేను ప్రపంచంలోని అగ్రరాజ్యాలను హెచ్చరిస్తూనే వచ్చారు. వారికి చరిత్రను గూర్చి, ప్రత్యేకించి 20వ శతాబ్ధములో సంభవించినటు వంటి రెండు వినాశన కార ప్రపపంచ యుద్దాలను గూర్చి గుణపాఠం నేర్చుకోవాలని సూచించాను. ఈ అంశంను గూర్చియే నేను వివిధ జాతులకు చెందిన అనేక మంది నాయకులకు లేఖలు కూడ వ్రాసాను. అందులో ప్రతి ఒక్కరు తమ తమ జాతి, తెగల ప్రయోజనాల కంటే సమాజిక ప్రయోజనాలకు ప్రాముఖ్యతనిస్తూ అన్ని రంగాలలో సమన్యాయమును పాటించుటకు, అదే విధముగా ప్రపంచ శాంతి, సామరస్యతలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించాను.

యుక్రేయిన్‌పై యుద్ధం ప్రారంభించడం చాలా దురదృష్ట కరం. పరిస్థితులు చాలా తీవ్ర రూపాన్ని దాల్చుతున్నాయి. రష్యా ప్రభుత్వం ఒక ముందు తీసుకోబోయే చర్యలు అందుకు భిన్నముగా నాటో మరియు అగ్రరాజ్యాల ఖండన చర్యల వలన ఈ యుద్ధం మరికొన్ని రోజుల వరకు కొనసాగవచ్చును. తద్వారా వాటి ఫలితాలు చాలా భయంకరముగా, వినాశకారికంగా ఉంటాయనడంలో కూడ ఎలాంటి సందేహం లేదు. కావున ఇకపై యుద్ధం జరుగకుండా, రక్తపాతాన్ని సృష్టించకుండా అడ్డుకొనుటకు అన్ని రకాలుగా ప్రయత్నించడమే మన తక్షణ కర్తవ్యంకావాలి. ప్రపంచం వినాశనం నుండి తప్పుకోవడానికి నేటికి ఇంకా సమయం ఉన్నది. రష్యా, నాటో మరియు అగ్రరాజ్యాలన్నింటికి నేను తెల్పునదేమనగా, వారు మానవ జీవన మనుగడ కోసం ఈ యుద్ధాన్ని ఆపడానికి అన్ని రకాలుగా ప్రయత్నించాలి. రాయబార చర్చల ద్వారా శాంతియుత మార్గాలను అన్వేషించండి.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాంగా నేను మీకు సూచించునదేమనగా ప్రపంచ శాంతి స్థాపనకు, మానవజాతి మనుగడ కోసం మీ జాతి ప్రయోజనాలను, శత్రుత్వాలను వీడనాడవలెనని ప్రపంచ రాజకీయ వేత్తలను ఆకాంక్షిస్తున్నాను. అందుకే ప్రపంచ పాలకులందరు విజ్ఞతతో వ్యవహరించాలని, మానవ జాతి అభ్యున్నతికి కృషి చేయాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

నేడు మరియు రాబోవు రోజులలో కూడ ప్రపంచ మార్గదర్శకులు యుద్ధాల నుండి, రక్తపాతాల నుండి వినాశనకార విపత్తుల నుండి మానవ జాతిని కాపాడుటకు పూర్తి స్థాయిలో తమ వంతు కృషి చేయాలని నేను మరల ప్రార్థించుచున్నాను. అగ్రరాజ్యాల పాలకులు, వారి ప్రభుత్వాలు మన పిల్లల మరియు వారి తరువాత వచ్చే తరాల వారి భవిష్యత్తును నాశనం కాకుండా కాపాడుటకు అన్ని రకాల జాగ్రతలను పాటిస్తారని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. వారి ప్రయత్నాలు, కృషిలు మనం మా రాబోవు తరాల వారి కొరకు సంతోషకరమైన, శాంతిప్రదమైన ప్రపంచాన్ని బహుమానంగా ఇచ్చి వెళ్ళాలనే పటిష్ట సంకల్పంను కనబర్చునవి కావాలి.

ప్రపంచ మార్గదర్శకులు నేటి సున్నిత పరిస్థితులను అర్థం చేసుకొంటూ ప్రపంచంలో శాంతిని నెలకొల్పు, పటిష్టపర్చు బాధ్యతలను ఉత్తమముగా నెరవేర్చువారు కావాలని నేను దుఆ చేస్తున్నాను. అల్లాహ్ తాలా అమాయకులందరిని , అభాగ్యులందరిని తన అభయంలో సురక్షితముగా ఉంచును గాకా! ప్రపంచంలో నిజమైన మరియు శాశ్వతమైన శాంతి నెలకొనును గాకా! ఆమీన్.

మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం నాయకులు.
(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ లండన్ పత్రిక సహకారంతో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

✿ హజ్రత్ అబూహురైరహ్ రజి యల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఉపవాసం ఢాలు వంటింది. కావున ఏ వ్యక్తి కూడ అసభ్య పదజాలంను ఉపయోగించ కూడదు. మూర్ఖత్వంతో మాట్లాడ కూడదు. ఒకవేళ ఎవరైన అతనితో తగాద పడినచో లేదా దూషించు చున్నచో , నేను ఉపవాసంను పాటిస్తున్నాను అని రెండు సార్లు తెలుపవలెను. ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నవో ఆ దైవ సాక్షిగా తెల్పుచున్నాను. ఉపవాసం పాటించు వ్యక్తి నోటి నుండి వచ్చే వాసన అల్లాహ్ తాలాకు కస్తూరి సువాసన కంటే ఇష్టమైనది. (అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు) అతడు తన భోజనాన్ని, త్రాగు పదార్థాలను , తన మనోవాంచనలు నా కోసం వదిలి వేస్తాడు. ఉపవాసంలు నా కోసం పాటిస్తున్నందున అందుకు ప్రతి ఫలంగా నేను దక్కుతాను, ప్రతి సత్కార్యమునకు 10 రెట్ల పుణ్యము లభిస్తుంది.

✿ హజ్రత్ సుహైల్ రజి దైవ ప్రవక్త దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: హుజూర్ (స) ఇలా తెలిపారు: స్వర్గంలో ఒక ద్వారము ఉన్నది. దాని పేరు రయ్యాన్. ప్రళయ దినమున ఉపవాసంను పాటించు వారు ఆ ద్వారము నుండి ప్రవేశిస్తారు. వారు కాకుండా మరెవరు కూడ ఆ ద్వారం నుండి ప్రవేశించలేరు. ఉపవాసం పాటించు వారు ఎక్కడున్నారు? అని ప్రశ్నించ బడును. అప్పుడు వారు నిలబడు తారు. వారు కాకుండా మరెవ్వరు కూడ ఆ ద్వారం నుండి ప్రవేశం చలేరు. కావున వారు ప్రవేశించగానే ఆ ద్వారము మూసివేయబడుతుంది. అప్పుడు కూడ ఎవరు ఆ ద్వారం నుండి ప్రవేశించలేరు. (బుఖారి)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రతి సంవత్సరం మనం ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సహంగా గుర్తుంచుకుంటాము మరియు ఈ రోజు సమావేశాలను నిర్వహించుకుంటాము. శత్రువులు ఇస్లాంపై చేస్తున్న ఆరోపణలకు సమాధానంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా నుండి సువార్తను పొంది ఒక కుమారుడి జననం గూర్చి భవిష్యవాణి చేశారు. ఇస్లాం ఎలాంటి సంకేతాలను ప్రదర్శించు శక్తిని కల్గిలేదని శత్రువులు ఆరోపణలు చేసేవారు.

ఆ కలయొక్క వాస్తవమేమనగా ఖుర్ఆన్‌యొక్క పరిజ్ఞానం నాలో ఇమిడించబడిందని తెలియజేస్తుంది. కావున ఈ పరిజ్ఞానం నాలో ఎంతగా ఇమిడిపోయిందనగా నేను ఏ సమావేశంలో ఉన్నా కూడ నేను కేవలం ఫాతిహ్ అధ్యయంతోనే ఇస్లామీయ సమస్యలన్నింటికి పరిష్కారమును చూపించగలనని నేను వాగ్దానం చేయుచున్నాను.

వారు రజి ఈ కర్తవ్యాన్ని నెరవేర్చినారు. వారి కాలంలోనే ఖుర్ఆన్ మజీద్ అనేక భాషలలోకి అనువాదించబడింది. అసంఖ్యాముగా కాకున్నను ఎక్కువ సంఖ్యలో ప్రచురించబడ్డాయి. ఆ కార్యమునే నేటికి కొనసాగిస్తూ రావడం జరుగుతుంది. వారి జీవిత కాలంలోనే 17, 18 భాషలలో ఖుర్ఆన్ అనువాదించ బడింది. అదే విధముగా ఇస్లాం ప్రచారం ప్రపంచ నలుమూలల వరకు కూడ వారి కాలంలోనే చేరింది.

నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు గాకుండా మరెవ్వరు కూడ ఇస్లాం పతాకంను ప్రపంచంలో మరొకసారి ఎగరవేయలేరు, ఇస్లాంను ప్రపంచంలో వ్యాపింపజేయలేరు. అల్లాహ్ తాలా మనకు ఈ బాధ్యతను నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 ఫిబ్రవరి 2022, (18 తబ్లీఘ్ 1401 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ప్రతి సంవత్సరం మనం ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సహంగా గుర్తుంచుకుంటాము మరియు ఈ రోజు సమావేశాలను నిర్వహించుకుంటాము. శత్రువులు ఇస్లాంపై చేస్తున్న ఆరోపణలకు సమాధానంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా నుండి సువార్తను పొంది ఒక కుమారుడి జననం గూర్చి భవిష్యవాణి చేశారు. ఇస్లాం ఎలాంటి సంకేతాలను ప్రదర్శించు శక్తిని కల్గిలేదని శత్రువులు ఆరోపణలు చేసేవారు. అందుకు హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. నేను దేవుని నుండి సువార్తను పొంది తెల్పుచున్నాను. నా ద్వారా బహిర్గతమగు ఒక గొప్ప నిదర్శనం ద్వారా ఇస్లాం సత్యత పూర్తి గావించబడుతుంది. ఆ నిదర్శనమేమనగా నాకు ఒక కుమారుడు జన్మించును, చాలా కాలం జీవించును. ఇస్లాంకు సేవచేయును. ఆపై ఈ ఈ ప్రత్యేకతలు అతనిలో ఉంటాయని కూడ హుజూర్ (అ) వివరించారు. సుమారు 52 నుండి 53 ప్రత్యేకతలను వివరించారు. ఇది ఒక సాధారణ భవిష్యవాణి కాదు. ఇందుకోసం ఒక నిర్ణయిత వ్యవధిని కూడ నిర్ధారించారు. మొత్తానికి ఆ నిర్ణయిత వ్యవధిలో ఆ సుపుత్రుడు జన్మించాడు. ఆపై చాలా కాలం జీవించాడు. ఆ సుపుత్రుడికి కూడ ఇస్లాంకు అసాధారణమైన సేవ చేయు భాగ్యం లభించినది. ప్రతి సంవత్సరం ఈ భవిష్యవాణిని ఆధారం చేసుకొని జమాఅత్ నిర్వహించే సమావేశాలలో విభిన్న అంశాలను గూర్చి తెలియజేయడం జరుగుతుంది. ఇన్షా అల్లాహ్ ఈ సంవత్సరం కూడ ఆ పరంపరయే కొనసాగును. అనేక ప్రాంతాలలో ఈ సమావేశాలను నిర్వహిస్తుంటారు. ఈ రోజును పురస్కరించుకొని ఎం.టి.ఏలో కూడ కార్యక్రమాలు ప్రసారమవుతాయి. వాటి ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయి. ప్రస్తుతం నేను ఆ సుపుత్రుడి బాల్యం ఎలా ఉండేది?, అతని ఆరోగ్యం ఏ విధముగా ఉండేది? అల్లాహ్ తాలా అతనితో ఎలా వ్యవహరించాడు? అనే కొన్ని అంశాలను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి పదాలలోనే మీ ముందు ప్రస్తావించదెను.

ఈ భవిష్యవాణి చాలా కాలం జీవితం పొందునట్టి ఒక బాలుడికి చెందినది. ఒక బాలుడు చాలా కాలం జీవితాన్ని పొందుతాడు అనేది భవిష్యవాణి. అలా చాలా కాలం జీవితం పొందే బాలుడు ఆరోగ్య స్థితిని హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి స్వయముగా తెల్పిన ఈ మాటల ద్వారానే మనం అర్థం చేసుకోవచ్చును. వారు రజి ఇలా తెలిపారు: బాల్యంలో నా ఆరోగ్యం చాలా దయనీయ స్థితిలో ఉండేది. ముందుగా పొడి దగ్గు ప్రారంభమైనది. ఆ తరువాత నా ఆరోగ్యం ఎంతగా క్షీణించినదనగా 11 నుండి 12 సంవత్సరాల మధ్యలో చావు బ్రతుకుతో పోరాడుచున్న స్థితిలో ఉన్నాను. సాధారణముగా నేను చాలా కాలం జీవించను అని భావించసాగారు. ఆ మధ్య కాలంలోనే నా కంటి చూపుకూడ మందగించినది. ఎంతగా అనగా చివరికి నా కన్నులలో ఒక కంటి చూపు పోయింది. అనగా ఆ కంటి ద్వారా ఏమి కనిపించేది కాదు. ఆ కన్ను ద్వారా చాలా కొద్దిగా మాత్రమే కనిపించేది. హుజూర్ రజి ఈ విషయాన్ని తెల్పుచున్నప్పుడు ఆ నాటి స్థితిని కూడ ఈ విధముగా తెలిపారు. నేడు కూడ ఆ ఒక్క కన్ను తక్కువ చూపును కల్గియున్నది. ఆ తరువాత నేను ఇంకొంచం పెద్దవాడిని అయ్యాక వరుసగా ఆరు నుండి ఏడు నెలల వరకు జ్వరం కొనసాగింది. దానిని క్షయ వ్యాధిగా భావించారు. అనగా టి.బి వ్యాధి. మరల ఇలా తెలిపారు: ఈ కారణాల వలన నేను సరిగా చదువుకోలేదు. పాఠశాలకు కూడ వెళ్ళలేని పరిస్థితి. లాహోర్‌కు చెందిన మాస్టర్ ఫకీరుల్లాహ్ గారు ఆ సమయంలో వారు లాహోర్‌లోనే ప్రసంగిస్తున్నారు. మాస్టర్ గారికి ముస్లిం టౌన్‌లో ఒక భవనం ఉన్నది. ఇలా తెలిపారు. వారు మా పాఠశాలలో లెక్కలు బోధించేవారు. వారు ఒకసారి నా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో నేను సరిగా చదవడం లేదని, పదే పదే పాఠశాలకు రావడం మానివేస్తున్నాను అని ఫిర్యాదు చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నన్ను కోపగించుకుంటారని నేను చాలా భయపడ్డాను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా సమాధానం ఇచ్చారు. చూడండి! మాస్టర్ గారు. అతడి ఆరోగ్యం సరిగా లేదు. కొన్ని విషయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో అతడు అప్పుడప్పుడు పాఠశాలకు వస్తున్నాడని మేము సంతోషపడుచున్నాము. కావున అతనిపై ఎక్కువ ఒత్తిడి చేయకండి. మరల ఇలా తెలిపారు: నాకు ఇంకా గుర్తుకున్న విషయమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఆ మాస్టర్ తో ఇలా అన్నారు. మేము అతనికి లెక్కలు నేర్పించి ఏమి చేయాలి, మేము అతని కోసం ఏదైన దుకాణంను తెరువాలా?.

ఇది వారి రజి గారి బాల్యపు ఆరోగ్య స్థితి మరియు స్కూల్‌కు వెళ్ళే విధానం. ఇలాంటి పరిస్థితులలో కూడ ఈ బాలుడు చాలా కాలం జీవించి ఉంటాడని ఎవరు ఖచ్చితముగా చెప్పగలరు?. కాని కేవలం చాలా కాలం జీవించడమే గాకుండా అతడు ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక

విజ్ఞానంను కల్గియుండును అని భవిష్యవాణిలో తెల్పడమైనది. ఇలాంటి పరిస్థితిలో అతనికి విజ్ఞానం లభిస్తుందని ఎవరు ఊహించగలరు. మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లను చదివినచో చాలును అని అనేవారు. మరల ఇలా తెలిపారు. నా ఆరోగ్యం ఇంతగా క్షీణించినది. ప్రాపంచిక పరమైన విద్యను అభ్యసించుటకు నేను ఏ మాత్రం అర్హుడిని కాను. నా చూపు కూడ మందగించినది. నేను ప్రైమరి, మిడిల్ మరియు ఎంట్రెన్స్ పరీక్షలన్ని ఫేలు అయ్యాను. ఏ పరీక్షలో కూడ పాస్ కాలేదు. కాని అల్లాహ్ తాలా నా గురించి నేను ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సాధిస్తానని తెల్పినాడు. కావున నేను ప్రాపంచిక విద్యను అభ్యసించకున్నను అల్లాహ్ తాలా నాకు ఎన్నో గొప్ప గొప్ప విజ్ఞానవంతమైన పుస్తకాలను నా పెన్ను ద్వారా వ్రాయించాడు. ప్రపంచీకులు వాటిని చదివి ఆశ్చర్యపోతున్నారు. ఇస్లామీయ సమస్యలకు ఇంతకు మించిన గొప్ప పరిష్కారములు మరేమియు లేవని అందరు స్వీకరించసాగారు. మరల వారు రజి ఇలా తెలిపారు: ప్రస్తుతం నేను తఫ్సీరే కబీర్ పేరున ఖుర్‌ఆన్ విశ్లేషణలకు చెందిన ఒక భాగాన్ని రచించాను. ఆ భాగాన్ని చదివి నేటి వరకు ఇంత గొప్ప విశ్లేషణను ఎవరు విశ్లేషించలేదని పెద్ద పెద్ద వ్యతిరేకులు కూడ అంగీకరించారు. నేను పదే పదే లాహోర్‌కు కూడ వస్తుంటాను. కాలేజిలకు చెందిన ప్రొఫేసర్లు, విద్యార్థులు, డాక్టర్లు, ప్రముఖ ప్లీడర్లు, వకీల్‌లు కూడ నన్ను కలుస్తుంటారని ఇక్కడి వారికి కూడ తెలుసు. అదే విధముగా నేటి వరకు ఏ ప్రముఖ ధార్మిక విధ్యావంతుడైన వచ్చి ఇస్లాం మరియు ఖుర్‌ఆన్‌లను గూర్చి నా ముందు ఆరోపణలు చేసినచో వారికి ఇస్లాం మరియు ఖుర్‌ఆన్ బోధనల ఆధారముగా సమాధానం ఇచ్చి వారిని సంతృప్తి పర్చని రోజు లేదు. చివరికి వారు కూడ వాస్తవానికి మేము ఇస్లాంపైన ఆరోపణలు చేయలేక పోయామని అంగీకరించేవారు. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం మాత్రమే. ఇదియే నాకు తోడుగా ఉన్నది. అలా కాకుండా నిజానికి చూసినచో నేను ప్రాపంచిక పరముగా ఎలాంటి విద్యను అభ్యసించలేదు. కాని అల్లాహ్ తాలాయే నాకు తనకు తానుగా విద్యనేర్పించాడు అనే విషయాన్ని నేను నిరాకరించలేను. స్వయముగా తానే నాకు ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞాన సంపదను అనుగ్రహించాడు.

మరల వారు ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక విజ్ఞానంల నుండి పొందు విషయంను అనగా అల్లాహ్ తాలా ఏ విధముగా వారికి విజ్ఞానంను నేర్పించాడు గూర్చి ఇలా తెలిపారు: నా బాల్యంలోనే నేను ఒక కలను చూశాను. అందులో ఒక గంట కనిపించినది. అందులో టన్ టన్ అనే శబ్దం వినబడసాగింది. అలా ఆ శబ్దం పెరిగి పెద్దది అవుతూ ఒక చిత్ర రూపంను ధరించిన ఫ్రేమ్ గా మారింది. ఆ ఫ్రేమ్‌లో ఒక రూపం ఏర్పడింది. కొంత సమయం తరువాత ఆ రూపం కదలాడ సాగింది. మరి కొంత సమయానికి అందులో నుండి ఒక వ్యక్తి క్రిందికి దూకి నా ముందుకు వచ్చాడు. ఆపై అతడు నేను దేవదూతను అని, తాను నాకు ఖుర్‌ఆన్ కరీంను నేర్పించుటకు వచ్చాడని తెలిపాడు. అందుకు నేను నేర్పించుము అని అన్నాను. అప్పుడు అతడు ఫాతియా అధ్యాయం యొక్క విశ్లేషణనే నేర్పించడం ప్రారంభించాడు. అతడు నేర్పుతూ ఉన్నాడు. అలా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ వరకు చేరుకున్నాడు. అప్పుడు ఇలా అన్నాడు. నేటి వరకు విశ్లేషకులందరు ఈ సూక్తి వరకు మాత్రమే విశ్లేషించారు. కాని నేను నీకు ఈ సూక్తి తదుపరి సూక్తుల విశ్లేషణను కూడ నేర్పిస్తాను అని అన్నాడు. అలా అతడు మొత్తం ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను నేర్పించాడు.

ఆ కలయొక్క వాస్తవమేమనగా ఖుర్‌ఆన్‌యొక్క పరిజ్ఞానం నాలో ఇమిడించబడిందని తెలియజేస్తుంది. కావున ఈ పరిజ్ఞానం నాలో ఎంతగా ఇమిడిపోయిందనగా నేను ఏ సమావేశంలో ఉన్నా కూడ నేను కేవలం ఫాతిహా అధ్యయంతోనే ఇస్లామీయ సమస్యలన్నింటికి పరిష్కారమును చూపించగలనని నేను వాగ్దానం చేయుచున్నాను.

వారు రజి బహిరంగముగానే ప్రజలలో ఈ ప్రసంగాన్ని వినిపిస్తున్నారు. ప్రపంచానికి తెల్పుచున్నారు. చాలెంజ్ ఇస్తున్నారు. కాని ఎన్నడు కూడ వారికి భిన్నముగా మరో వ్యక్తి నిలబడిన ఆనవాళ్ళు లేనలేవు.

మరల ఇలా తెలిపారు:. నేను ఇంకా బాల్యంలోనే ఉన్నాను. స్కూల్‌లో చదువుకుంటున్నాను. మా స్కూల్‌కు చెందిన ఫుట్ బాల్ టీం అమృతసర్‌కు చెందిన కాల్సా కాలేజ్ టీంతో ఆడుటకు వెళ్ళింది. పోటి జరిగింది. మా టీం గెలిచింది. ఆ సమయంలో మన జమాఅత్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్న ముసల్మానులైనప్పటికి, ఒక విధముగా ముసల్మానులకు పరోక్షముగా గెలుపు లభించినందున అమృతసర్‌కు చెందిన ఒక సంపన్నుడు మా టీం సభ్యులు తేనీటి విందుకు ఆహ్వానించాడు. మేము అక్కడికి చేరుకున్న తరువాత ఉపన్యసించమని నన్ను నిలబెట్టారు. ఇందుకోసం నేను ఎలాంటి తయారి చేసుకోలేదు. కాని నన్ను నిలబెట్టిన తరువాత ఒక్కసారిగా నాకు ఆ దేవదూత ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ నేర్పిన విషయం గుర్తుకు వచ్చింది. కావున ముందుగా నేను అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్! నీ దేవదూత నాకు ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ నేర్పినట్లుగా నాకు కల వచ్చింది కావున అది నీవు నేర్పించినదా? లేక నా మనో వాంచల ఫలితమా? అని నేను ఈ సమయంలో పరీక్షించి తెలుసుకోవాలనుకుంటున్నాను అని దుఆ చేశాను.

ఒకవేళ ఆ కల నీవు చూపించినదే అయినచో నేటి వరకు ఈ ప్రపంచంలో ఎవరు ప్రస్తావించని విషయాన్ని ఈ రోజు నాకు నేర్పుము అని బలంగా కోరుకున్నాను. ఇలా దుఆ చేసిన వెంటనే అల్లాహ్ తాలా నా మనస్సులో ఒక అంశాన్ని ప్రేరేపించాడు. అప్పుడు నేను ఇలా ప్రసంగించాను. చూడండి! ఖుర్‌ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాలీన్ అనే దుఆను నేర్పించాడు. అనగా ఓ ముసల్మానులారా! మీరు మీ 5 పర్యాయముల నమాజ్‌లలో ప్రతి రకాత్‌లో మమ్ములను మఘ్జూబ్ మరియు జ్జాల్లిన్‌లుగా కాకుండా చూడుము అని ఈ దుఆను పఠించండి. మఘ్జూబ్ అనే పదానికి అర్థం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌లలో స్వయముగా వివరించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు. మఘ్జూబ్ అనగా యూదులు, జ్జాల్ అనగా క్రైస్తవులు. కావున ఘైరిల్ మఘ్జూబి అనగా ఓ దేవుడా! మమ్ములను యూదుల వలే కాకుండా చూడుము. వల జ్జాల్లీన్ అనగా మమ్ములను క్రైస్తవులుగా కాకుండా చూడుము. మనకు ఈ అంశంను గూర్చి వివరణ ఇంకా ఈ విషయం ద్వారా కూడ స్పష్టమవుతుంది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఈ సమాజంలో ఒక మసీహ్ అవతరించును. కావున ఎవరైతే వారిని తిరస్కరిస్తారో వారు ఖచ్చితముగా యూదుల స్వభావంను అలవర్చుకున్న వారగుదురు. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకానొక కాలంలో క్రైస్తవుల అల్లరులు హద్దులు మీరిపోవును. ప్రజలు రొట్టెల కోసం, ఉద్యోగాల కోసం, సమాజంలో గౌరవాన్ని పొందడం కోసం క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తారు. లేదా తమ ఇస్లాం ధర్మ బోధనలను సరిగా అర్థం చేసుకోకుండా మోసపోయి కూడ క్రైస్తవాన్ని స్వీకరిస్తారు. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఈ ఫాతిహా అధ్యాయము మక్కా నగరంలో అవతరించినది. ఆ కాలంలో క్రైస్తవులు గాని, యూదులు గాని ఇస్లాం పట్ల అంతగా వ్యతిరేకత చూపేవారు కాదు. ఆ కాలంలో అందరి కంటే ఎక్కువగా మక్కాలో ఉన్నటు వంటి విగ్రహారాధకులు మాత్రమే ఇస్లాంను వ్యతిరేకించేవారు. అయినా కూడ ఓ అల్లాహ్ మేము విగ్రహారాధకులుగా మారకుండా చూడుము అనే దుఆను నేర్పించలేదు. కేవలం ఓ అల్లాహ్ ! మమ్ములను యూదులుగా, క్రైస్తవులుగా మారకుండా చూడుము అనే దుఆను మాత్రమే నేర్పించడం జరిగింది. ఈ ఆధ్యాయం ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా మక్కాలో శాశ్వతముగా విగ్రహారాధనను అంతమొందించబడును అని, వారి ఆనవాళ్ళు కూడ ఎక్కడ కనిపించవని అల్లాహ్ తాలా భవిష్యవాణి రూపంలో తెల్పినాడు. అందుకే వారిలా మారకుండా ఉండడం కోసం ముసల్మానులకు దుఆ నేర్పించవలసిన అవసరం రాలేదు. హాం యూదులు మరియు క్రైస్తవులు మాత్రమే మిగిలిపోతారు. కావున మీరు వారి విపత్తుల నుండి రక్షించబడడం కోసం ఎల్లప్పుడు ఈ దుఆను పఠిస్తూనే ఉండాలి అని నేర్పించడం జరిగింది. నా ఈ ప్రసంగం పూర్తి కాగానే పెద్ద పెద్ద సంపన్నులు నన్ను కలవడానికి వచ్చారు. ఆపై మీరు ఖుర్‌ఆన్ షరీఫ్‌ను చాలా బాగా అధ్యాయనం చేశారని కొనియాడారు. మేము మా జీవితంలోనే ఈ అంశాన్ని మొదటి సారిగా

విన్నాము. వాస్తవానికి ఆ సమయానికి నా వయస్సు 20 సంవత్సరాలే. ఆ వయస్సులోనే అల్లాహ్ తాలా ఈ అంశాన్ని నాకు నేర్పినాడు. మొత్తానికి అల్లాహ్ తాలా తన దూత ద్వారానాకు ఖుర్‌ఆన్ కరీం విజ్ఞానాన్ని నేర్పించాడు. ఏ విధముగానైతే ఒక ఖజాన యొక్క తాళం చెవి లభించినచో ఎలా ఉంటుందో ఆ విధముగా నాకు పవిత్ర ఖుర్‌ఆన్ విజ్ఞానపు తాళం చెవులు కూడ లభించినట్లుగా ఆ దేవదూత నాలో ఖుర్‌ఆన్ విజ్ఞానాన్ని ఇనుమడింప జేశాడు. ప్రపంచపు ఏ విజ్ఞాన వంతుడు నా ముందుకు వచ్చినా కూడ నేను అతనికి ఖుర్‌ఆన్ కరీం యొక్క వైభవాన్ని వర్ణించి చూపుతాను. ఇది లాహోర్ నగరం. లాహోర్ లోనే వారు రజి ప్రసంగించుచున్నారు. ఇక్కడ యూనివర్సిటీలు ఉన్నాయి. ఎన్నో కాలేజీలు ఉన్నాయి. ఈ నగరంలో ఎంతో మంది గొప్ప గొప్ప విద్యావంతులు ఉన్నారు. నేను వారందరికి తెల్పునదేమనగా, ప్రపంచానికి చెందిన ఏ అంశంలోనైన పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి నా ముందుకు వచ్చినా, ప్రపంచానికి చెందిన ఏ ప్రొఫెసర్ నా ముందుకు వచ్చినా, ప్రపంచానికి చెందిన ఏ శాస్త్రవేత్త నా ముందుకు వచ్చినా, వారు తమ విజ్ఞానంతో ఖుర్‌ఆన్ కరీంపై ఆరోపణలు చేసిన కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి ఆరోపణలు ఖండిస్తూ వారికి సంతృప్తి కరమైన సమాధానాలను ఇచ్చేదను. నేను దేవుని గ్రంథం నుండే సమాధానం ఇచ్చెదనని కూడ నేను వాగ్దానం చేస్తున్నాను. ఖుర్‌ఆన్ కరీం సూక్తుల ద్వారానే నేను వారి ఆరోపణలను ఖండించి చూపెదను.

(మైహి ముస్లేహ్ మౌవూద్ కి పేష్‌గోయికా మిస్దాఖ్ హూం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 213-217)

వారు తెల్పినట్లుగా ఈ ఘటన వారి 20 సంవత్సరాల వయస్సులో జరిగిన ఘటన. ఆ సమయంలోనే వారికి అల్లాహ్ తాలాపై సంపూర్ణ విశ్వాసం ఉండేది. కాని ఈ విశ్వాసం ఏ వయస్సులో పరిపూర్ణతకు చేరింది అనేఅంశంను గూర్చి స్వయముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు. దీని ద్వారా అల్లాహ్ తాలాయే వారిని బాల్యం నుండి ముస్లేహ్ మౌవూద్ గా తీర్చిదిద్దుతున్నట్లుగా అర్థం అవుతుంది.

ఈ క్రమంలోనే వారు రజి ఇలా తెలిపారు: 1900 సంవత్సరంలో నా మనస్సులో ఇస్లామీయ ఆదేశాల వైపు శ్రద్ధ చూపాలనే ఆసక్తి పెరిగింది. అప్పటికి నాకు 11 సంవత్సరాలే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోసం ఒక వ్యక్తి ఒక ప్రత్యేక వస్త్రంతో తయారు చేసిన చొక్కాను తీసుకవచ్చాడు. నేను ఆ చొక్కాను హుజూర్ (అ) నుండి తీసుకున్నాను. ఇతర ఆలోచనలతో కాదు. ఆ చొక్కా రంగు మరియు దానిని తయారు చేసిన విధానం నాకు చాలా బాగా నచ్చినది. నేను దానిని తొడుక్కొలేను. ఎందుకనగా ఆ చొక్కా చేతులే నా కాళ్ళ క్రిందికి వరకు వచ్చాయి. నేను 11 సంవత్సరాలకు చేరుకున్నప్పుడు 1900లనంవత్సరంలోకి అడుగుపెట్టాను. అనగా 19వ శతాబ్దపు ప్రపంచంలోకి అడుగు పెట్టాను. ఆ సమయంలో నా మనస్సులో ఒక బలమైన ఆలోచనల కల్గింది. నేను అల్లాహ్ తాలాను ఎందుకు విశ్వసించు తున్నాను? అతని ఉనికికి ఆధారమేమిటి? నేను చాలా రాత్రి వరకు ఈ విషయాలను గూర్చియే ఆలోచించే వాడిని. చివరికి 10, 11 గంటల మధ్యలో ఆం దేవుడు ఉన్నాడు అనే ఆలోచనల నా మనస్సుకు తట్టింది.

ఆ సమయంలో నాకు కల్గిన ఆనందం, సంతోషం ఏ స్థాయిలో కలిగాయి అనగా తప్పిపోయిన బాలుడికి తన తల్లి కనిపించినచో కల్గినంతగా కలిగాయి. ఆ స్థాయిలో నాకు సంతోషం, ఆనందం కలిగాయి. నా సృష్టి కర్త నాకు దొరికాడు. 11 సంవత్సరాల వయస్సులో ఈ భావాలు ఉన్నాయి. ఆలకింపు విశ్వాసం విజ్ఞానపూరిత విశ్వాసం గా మారిపోయింది. అనగా వింటూ వచ్చిన విశ్వాసం విజ్ఞాన పరమైన విశ్వాసంగా మారిపోయింది. మొత్తానికి వారు ఇలా తెలిపారు. నేను నా సంతోషాన్ని అదుపు చేసుకోలేక పోతున్నాను. కావున నేను ఆ సమయంలోనే అల్లాహ్ తాలాతో దుఆ చేశాను. చాలా కాలం పాటు ఆ దుఆను చేస్తూనే వచ్చాను. అల్లాహ్! నాకు నీ ఉనికిని గూర్చి ఎన్నడు కూడ అనుమానం కలుగకుండా చూడుము. అప్పుడు నాకు 11 సంవత్సరాలు. నేడు నేను 35 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నాను. కాని నేడు కూడ నేను ఆ దుఆను చాలా ప్రతిష్ఠాత్మకముగా చూస్తాను. నేడు కూడ నేను ఆ దుఆనే చేస్తున్నాను. ఓ అల్లాహ్! నీవు నాకు ఎన్నడు కూడ నీ ఉనికిని గూర్చి అనుమానంను రాకుండా చూడుము. ఆం అప్పుడు నేను బాలుడిని. కాని నేడు నాకు చాలా అనుభవం ఉన్నది. కావున నేడు నేను ఆ దుఆను ఈ విధముగా చేస్తున్నాను. ఓ అల్లాహ్! నీవు నీ ఉనికిని గూర్చి నాకు ఖచ్చితమైన నమ్మకాన్ని కల్గించుము. మొత్తానికి వారు ఇలా తెలిపారు: విషయం ఎక్కడి నుండి ఎక్కడి చేరుకున్నదో చూడండి. నేను వ్రాస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక చొక్కాను నేను అడిగి తీసుకున్నాను. నేను పైన పేర్కొన్న ప్రశ్నల అలలు నా మనస్సులో ఎగిసి పడుతుండగా ఒకరోజు నేను మధ్యాహ్నం వేళ లేదా ఇష్రాఖ్ సమయంలో వజూ చేసుకున్నాను. ఆ చొక్కా అందముగా ఉన్నదనే ఉద్దేశంతో గాకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్రమైన, శుభప్రదమైన చొక్కా అనే ఉద్దేశంతో దానిని తొడుకున్నాను. దేవుని అవతారుని పవిత్రమైన వస్తువనే భావన మొదటి సారిగా నా మనస్సులో అప్పుడే కల్గింది. ఆ తరువాత నేను తలుపులు మూసుకొని బాగా ఏడుస్తూ దుఆ చేశాను. నవాఫిల్ చదివాను.

(యాదే అయ్యామ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పుట 365-366)

ఈ అంశంను గూర్చియే అనగా 11 సంవత్సరాల వయస్సులోనే దేవున్ని ఎలా గుర్తించ గలిగాను? అనే విషయాన్ని మరొక చోట ఈ విధముగా తెలిపారు. నేను 11 సంవత్సరాల వయస్సులో ఉన్నాను. ఆ సమయంలో నేను నా సిద్ధాంతాన్ని విశ్వాసముగా మార్చుకొను భాగ్యమును అల్లాహ్ తాలా నాకు తన అనుగ్రహంతో అందించాడు. మఘ్‌రిబ్ తరువాత సమయం. నేను మా ఇంట్లోనే ఉన్నాను. అప్పుడే ఒక్కసారిగా నా తండ్రి అహ్మదియ్య జమాఅత్ స్థాపకుడు అయినందునే నేను అహ్మదీయుడిని అయ్యానా? లేదా అహ్మదియ్యత్ స్వచ్ఛమైనదని నేను అహ్మదియ్యుడిని అయ్యానా? ఈ జమాఅత్ అల్లాహ్ తాలా స్థాపించినదేనా? అనే ఆలోచనలు నాలో కదలసాగాయి. ఈ ఆలోచనలు రావడంతోనే ఈ విషయంపై ఆలోచించిన తరువాతే ఇక్కడి నుండి వెళ్ళుతాను. ఒకవేళ అహ్మదియ్యత్ నిజమైనది కాదని తెలిసినచో నేను నా గదిలోకే వెళ్ళను, ఇక్కడి నుండే నేను బయటికి వెళ్ళిపోతాను అని నిశ్చయించుకున్నాను. ఇది 11 సంవత్సరాల ఒక బాలుడి ఆలోచనలు. మరల ఇలా తెలిపారు: మొత్తానికి నేను నిశ్చయించుకున్న తరువాత ఆలోచించసాగాను. ఫలితముగా సహజసిద్ధముగా కొన్ని ఆధారాలు నా ముందుకు వచ్చాయి. వాటిని నేను ఖండించుటకు ప్రయత్నించాను. ముందుగా ఒక ఆధారాన్ని తీసుకున్నాను దానిని ఖండించాను. ఆ తరువాత రెండవ ఆధారాన్ని తీసుకొని ఖండించాను. ఆ తరువాత మూడవ ఆధారమును తీసుకొని దానిని కూడ ఖండించాను. అలా చివరికి నాలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజంగా దేవుని ప్రవక్తయేనా? నా తల్లి దండ్రులు వారిని విశ్వసించు చున్నందుకే నేను వారు సత్యవంతులని నమ్ముచున్నానా? లేదా వారు సత్యవంతులైన దేవుని ప్రవక్త అనే ఆధారము నాకు దొరికినందుకు నేను వారిని సత్యవంతులుగా విశ్వసించుచున్నానా? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ ప్రశ్నలు నా ముందుకు రాగానే ఈ విషయంలో కూడ తీర్మానించుకొని ఉంటాను అని భావించాను. ఆ తరువాత సహజ సిద్ధముగా నా మనస్సులో దేవుని ఉనికిపై కూడ కొన్ని ప్రశ్నలు తలెత్తాయి. కావున ఈ ప్రశ్నలకు కూడ సమాధానం లభించాలని భావించుకున్నాను. అనగా నేను అల్లాహ్ తాలాను కేవలం నామ మాత్రముగా సిద్ధాంతంగానే నమ్ముతున్నానా? లేదా ఈ ప్రపంచానికి ఒక్కడే దేవుడు ఉన్నాడనే అతని వాస్తవికత నిజానికి నాపై బహిర్గతమైనదా?. అప్పుడు అల్లాహ్ తాలా ఉనికిని గూర్చి కూడ నేను ఆలోచించసాగాను. ఒకవేళ దేవుడు ఉన్నచో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రవక్తయే అవుతారు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రవక్త అయినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సత్యవంతులే అవుతారు, ఒకవేళ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులే అయినచో అహ్మదియ్యత్ కూడ నిశ్చయముగా సత్యవంతమైనదే. ఒకవేళ ఈ ప్రపంచానికి దేవుడే లేకున్నచో మిగిలినవన్ని కూడ కల్పితాలే అని నా మనస్సు నాకు తెల్పినది. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు. ఏది ఏమైనప్పటికి నేడు నేను ఈ ప్రశ్నలకు సమాధానాలను వెదుకుతాను అని నిశ్చయించుకున్నాను. ఒకవేళ దేవుడే లేడని నా మనస్సు నాకు సాక్ష్యాన్ని ఇచ్చినచో నేను ఇంటికే వెళ్ళను.

వెంటనే ఇంట్లో నుండి బయటికి వెళ్ళిపోతాను. మరల ఇలా తెలిపారు. ఇలా నిశ్చయించుకొని నేను సమాధానాలను వెదకడం ప్రారంభించాను. ఆలోచిస్తూనే ఉన్నాను. వయస్సు దృష్ట్యా బాలుడిని. కావున నేనుఆ ప్రశ్నలకు సరైన సమాధానంను ఇవ్వలేక పోతున్నాను. అయినా కూడ నేను ఆలోచిస్తూనే ఉన్నాను. చివరికి నా మేథస్సు అలసిపోయింది.

అప్పుడు నేను ఆకాశం వైపు చూశాను. ఆ రోజు మబ్బులు లేకుండెను. ఇప్పుడు అల్లాహ్ తాలా వారికి ఈ విధానమును నేర్పుచున్నాడు. మరల ఆకాశం వైపు చూడసాగాను. ఆకాశం నిర్మలముగా ఉన్నది, నక్షత్రాలు ఎంతో ప్రకాశంగా వెలుగుతున్నాయి. అలసిపోయిన మేథస్సు గల ఒక వ్యక్తికి ఇంతకన్న ఆనందమైన, స్పష్టమైన దృశ్యం మరేమైన ఉంటుందా?. నేను అలసిపోయి ఉన్నాను. ఆకాశాన్ని చూస్తూ ఉన్నాను. నక్షత్రాలను సమూహ పరుస్తుంది. కావున నేను కూడ ఆ నక్షత్రాలను చూడసాగాను. చివరికి వాటిలోనే నిమగ్నమై పోయాను. కొంత సమయం తరువాత నా మనస్సుకు ప్రశాంతత లభించిన తరువాత నేను నా మనస్సులో ఇలా ఆలోచించ సాగాను. ఎంత మంచి నక్షత్రాలు. కాని ఈ నక్షత్రాల తరువాత ఏముంటాయి?. ఆ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయని నా మనస్సు సమాధానం ఇచ్చింది. ఆ తరువాత మరి ఆ నక్షత్రాల తరువాత ఏముంటాయి? అనే ఆలోచనల మళ్ళీ కల్గింది. నా మేథస్సు ఈ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయని సమాధానం ఇచ్చింది. అప్పుడు కూడ అలాగైనచో వాటి తరువాత మరల ఏముంటాయి?. అనే ప్రశ్న కల్గింది. అప్పుడు కూడ నా మనస్సు మరియు మేథస్సు ఈ నక్షత్రాల తరువాత కూడ నక్షత్రాలే ఉంటాయి అని సమాధానం ఇచ్చాయి. అప్పుడు నా మనస్సులో ఇలా ఎందుకు ఒకటి తరువాత రెండవది, రెండు తరువాత మూడవది, మూడు తరువాత నాలుగవ నక్షత్రం ఉంటుంది?ఈ పరంపర ఎక్కడ అంతమొందదా? ఒకవేళ అంతమొందినచో ఆ తరువాత ఏమి ఉంటుంది?. ఈ ప్రశ్న విషయంలో అనేకులు ఆశ్చర్యపోతుంటారు. వారు ఇలా అన్నారు. అల్లాహ్ తాలా అపరిధిని కల్గినవాడు అని మనం అంటాము కదా! మరి దాని అర్థమేమిటి? దేవుడు శాశ్వితుడు అని అంటాము కదా! మరి దాని అర్థమేమిటి?. చివరికి ఏదో ఒక పరిధి ఉండాలి కదా! నక్షత్రాల విషయంలో కూడ ఈ ప్రశ్నయే నా మనస్సులో తలెత్తింది. చివరికి వీటి పరంపర ఎక్కడో ఒకచోట ముగుస్తుందా? లేదా? ఒకవేళ ముగిసినచో ఆ తరువాత ఏముంటుంది?. ఒకవేళ ముగియకున్నచో అంతమే లేని ఈ పరంపర ఏమిటి? అనే ఆలోచనలు నాలో కదులాడ సాగాయి. నా మేథస్సు ఈ స్థాయికి చేరుకున్న తరువాత దేవుని ఉనికికి పరిది ఉన్నదా? లేదా? అనే ప్రశ్నయే వ్యర్థమైనదని నేను అర్థం చేసుకున్నాను. మీరు దేవున్ని వదిలి వేయండి. నా కన్నుల ముందు ఉన్నటు వంటి ఈ నక్షత్రాల పరంపరను గూర్చి ఏమి చెప్పగలరు. ఒకవేళ వీటి పరంపర పరిమితమైనచో పరిమిత మనగా ఒక దాని తరువాత మరొకటి ప్రారంభం కావడం. కావున ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఒకవేళ పరిమితమైనచో వీటి తరువాత ఏమి ఉన్నది?. ఒకవేళ అది కూడ పరిమితమైనచో దాని తరువాత ఏమున్నది. ఒకవేళ నక్షత్రాల విషయంలోనే మానవుడు అపరిమిత పరంపరను కల్గియున్నాయని భావించినచో మరి అల్లాహ్ తాలా ఉనికి విషయంలో మానవుడు ఎందుకు దేవుని ఉనికి అపరిమిత మైనదని అంగీకరించలేక పోతున్నాడు?. అప్పుడు నా మనస్సులో హాఁ నిజానికి దేవుడు ఉన్నాడు. ఎందుకనగా అతడు ఈ సృష్టి ధర్మంలో ఈ ప్రశ్ననే కల్గించాడు. ఆ ప్రశ్నయే అతని ఉనికి విషయంలో కూడ తలెత్తుతుంది. కావున అతడే ఈ సమాధానంను ఇచ్చాడు. అనగా మీరు నన్ను అసహజమైన వస్తువుగా భావించి ఒకవేళ నాపై ఆరోపణలు చేస్తున్నచో మీకు కనిపిస్తున్న వస్తువుల విషయంలో మీ సమాధానం ఏమిటి?. నిజానికి అలాంటి ఆరోపణలే మీరు నాపై చేస్తుంటారు. ఆ ఆరోపణలు వాటికి కూడ వర్తిస్తుంటాయి కదా?. నిజానికి మీ వద్ద ఇందుకు సంబంధించి ఎలాంటి సమాధానం లేదు. దేవుడు అపరిమిత ఉనికిని కల్గి ఉన్నాడనే విషయం మాకు అర్థం కావడం లేదని మీరు నిర్మొహమాటంగా అంటూ ఉంటారు. మరొక చోట వారు రజి ఇలా తెలిపారు: ఈ ఆధారంతో నాకు దేవుని ఉనికిని గూర్చి ఆధారం దొరకగానే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత నాపై బహిర్గతమైనది.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 19, పుట 689-692)

మొత్తానికి అల్లాహ్ తాలా వారి రజికు విజ్ఞానంను అనుగ్రహించాడు అనడానికి ఒక నిదర్శనం. ఒక సాధారణ విద్యాభ్యాసం చేసిన బాలుడి మనస్సులో ఇలాంటి ప్రశ్నలు తలెత్తించి మరల స్వయముగా తానే మార్గదర్శనం చూపడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి తమ ఆలోచనలను ఈ విధముగా తెల్పుచున్నారు. ఈ ఆలోచనలను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి వ్యక్తపర్చుతున్నారు. తద్వారా కూడ వారు రజి ఈ బాలుడే ముస్లేహ్ మౌవూద్ అని, ముస్లేహ్ మౌవూద్గా నిలుస్తాడని అర్థం చేసుకున్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఒకటి రెండు సంఘటనలను గూర్చి తెల్పుతాను. వారు రజి ఇలా తెలిపారు: చాలా క్రితం నేను కొంత మంది మిత్రులతో కలసి తష్‌హీదుల్ అజ్హాన్ పత్రికను ప్రారంభించాను. ఆ పత్రికను మేరుగు పర్చడం కోసం ఒక వ్యాసంలో ఈ పత్రిక యొక్క లక్ష్యయాలు ఉద్దేశాలను గూర్చి వివరించాను. ఆ వ్యాసం ప్రచురించబడిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ తాలా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధిలో ఆ వ్యాసంను గూర్చి పొగిడారు. ఈ వ్యాసాన్నికి ఉన్నటు వంటి ప్రత్యేకతను చూసినచో హుజూర్ (అ) కూడ తప్పకుండా చదవాలనుకుంటారు అని అన్నారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లోకి ఆ పత్రికను తెప్పించారు. బహుశా మౌల్వీ ముహమ్మద్ అలీ గారితో ఆ వ్యాసాన్ని చదివించి విన్నారు. ఆపై ప్రశంసించారు. కాని ఆ తరువాత నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహుతాలా అన్‌హును కలిసాను. ముందుగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు ప్రశంసించారు. ఆ తరువాత వ్యక్తిగతంగా కలిసినప్పుడు వారు నాతో ఇలా అన్నారు. మియాఁ నీ వ్యాసం చాలా బాగున్నది. కాని నా మనస్సు సంతోషించలేదు. మరల ఇలా తెలిపారు. మన దేశంలో ఒక సామెత చాలా ప్రాచుర్యం పొందినది. అదేమనగా ఒంటె 40రూపాయలకు, ఒంటె పిల్ల 42 రూపాయలకు అని. అనగా ఒక ఒంటె ధర తక్కువగా ఉన్నది కాని దాని పిల్ల ధర మాత్రం తల్లి ఒంటె కన్న 2 రూపాయలు అధికముగా ఉన్నది. నీవు ఆ సామేతను పూర్తి చేయలేదు అని అన్నారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. నాకు పంజాబి పూర్తిగా రాదు, కావున నేను ఆ సామేత యొక్క అర్థాన్ని గ్రహించలేక పోయాను. అందుకే నా ముఖంలో ఆశ్చర్యమును చూసి హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి ఇలా అన్నారు. బహుశా నీవు ఆ సామేత యొక్క అర్థాన్ని గ్రహించలేక పోయావను కుంటాను. మరల ఇలా అన్నారు. మన ప్రాంతానికి చెందిన సామేతయే ఇది. ఒక వ్యక్తిని ఒంటెను అమ్ముతున్నాడు. తోడుగా ఒంటె పిల్ల కూడ ఉన్నది. దానిని ఈ ప్రాంతంలో టూడా అని అంటారు. మరొక వ్యక్తి దాని ధరను అడిగాడు. అందుకు అతడు ఒంటె ధర 40 రూపాయలు కాని ఈ ఒంటె పిల్ల ధర మాత్రం 42 రూపాయలు అని బదులిచ్చాడు. అందుకు ఆ వ్యక్త ఇదెక్కడి న్యాయం? అని అడిగాడు. అందుకు ఆ వ్యక్తి ఈ టూడా ఒంటె అనబడుతుంది. ఒంటె పిల్ల అని కూడ పిలువబడుతుంది అని సమాధానం ఇచ్చాడు. అదే విధముగా నీ వద్ద హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బరాహీనే అహ్మదియ్య ఉన్నది కదా!. బరాహీనే అహ్మదియ్యను రచించు చున్నప్పుడు హుజూర్ (అ) అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు ఎలాంటి ఇస్లామీయ అంశాలు లేకుండెను. కాని నీకు మాత్రం ఆ అవకాశం ఉండెను. కావున నీవు ఆ రచనను ఆధారం చేసుకొని దాని కంటే ఇంకా నూతనమైన అంశాలతో కూడిన వ్యాసాన్ని లిఖిస్తావు అని భావించాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. కేవలం వారిరచనలోని గోప్యమైన అంశాలను బాహ్యపరుస్తూ విశ్లేషించడం కాకుండా అవతార పురుషుల కంటే ఉత్తమమైన విజ్ఞానాన్ని మరెవరైన తీసుకరాగలరా! (ఇది ప్రశ్న కాదు). హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్ అనుహు గారి అర్థమేమనగా, తదుపరి వారసులు గత పునాదులను శిఖర స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తారు అని భావించారు.

వాస్తవానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఆరోగ్య పరిస్థితిని గూర్చి కూడ తెలుసు. విజ్ఞానంను గూర్చి కూడ తెలుసు. అయిన కూడ వారి పట్ల ఇంతటి ఉన్నత ఆలోచనలను కల్గి ఉండడం నిశ్చయముగా ఈ బాలుడిలో ఆ సామర్థ్యం ఉన్నదనే విషయాన్ని వారు గుర్తించారు. పైగా ఆ బాలుడిలో కూడ ఉన్నతమైన ఆంశాలను లిఖించు సామార్థ్యం కూడ ఉన్నది. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: ఈ ఆంశాన్ని రాబోవు తరాలవారు దృష్టి యందుంచుకున్నచో స్వయముగా వారు ఈ శుభములను, అనుగ్రహాలను పొందగలరు. పైగా జాతి కొరకు కూడ శుభములను, అనుగ్రహాలను చేకూర్చినవారు అవుతారు. కాని తమ పూర్వీకులను సత్కార్యములలోనే అధిగమించుటకు ప్రయత్నించవలెను. అంతేగాని ఒక దొంగ కొడుకు తండ్రి కంటే ఎక్కువగా దొంగతనాలు చేసి గజ దొంగగా మారకూడదు. దీని అర్థమేమనగా నమాజ్ సల్పుతల్లిదండ్రుల పిల్లలు వారి కంటే అధికముగా నమాజ్‌లు చదువుటకు ప్రయత్నించవలెను.

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 3, పుట 484-485)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి బాల్యపు ఆరోగ్యాన్ని గూర్చి ఇంతకు ముందే ఒక ఘటనను తెలిపాను. వారి రజి గారి ఆరోగ్య పరిస్థితి, విజ్ఞాన స్థాయిలను గూర్చి మరొక ఆంశం కూడ గలదు. వాస్తవానికి హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో వారి రజికు ఉన్నటు వంటి ప్రేమ, దయతో కూడిన సంఘటన ఇది. దీని ద్వారా హుజూర్ (అ) కూడ ఈ బాలుడే ముస్లేహ్ మౌవూద్ అని ఖచ్చితమైన నమ్మకాన్ని కల్గియుండేవారని తెలుస్తుంది.

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు. నా విద్యాభ్యాసంలో అందరి కంటే ఎక్కువ ఉపకారం హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారిది నాపై గలదు. . వారు రజి వైద్యులు కూడ. కావున నేను ఎక్కువ సమయం పుస్తకాన్ని చూడలేను అనే విషయం కూడ వారికి తెలుసు. అందుకే వారు ఈ విధానాన్ని ఎంచుకున్నారు. వారు రజి తమ వద్ద నన్ను కూర్చొబెట్టుకునేవారు. ఆపై ఇలా అనేవారు. మియాం నేను చదువుతూ ఉంటాను. నీవు వింటూ ఉండుము. ఆ తరువాత వారు తమ ఆరోగ్య స్థితిని గూర్చి వివరించుతూ ఇలా తెలిపారు: ఇందుకు గల కారణమేమనగా బాల్యంలోనే నా కన్నులు మందగించాయి. ఇంతకు ముందు కూడ కన్నులను గూర్చి తెలిపాను. నిరంతరం మూడు నుండి నాలుగు సంవత్సరాల వరకు నా కన్నులు చాలా నొప్పిగా ఉండేవి. నొప్పి ఎంత తీవ్రముగా ఉండేదనగా డాక్టర్లు ఈ బాలుడి చూపు పోతుందని కూడ చెప్పారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా ఆరోగ్యంను గూర్చి ప్రత్యేకముగా దుఆలు చేయడం ప్రారంభించారు. ఆపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా కోసం ప్రత్యేకించి ఉపవాసాలు ఉండడం కూడ చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. వారు (అ) ఎన్ని ఉపవాసాలు పెట్టారు అనే విషయం ఇప్పుడు నాకు గుర్తుకులేదు. మొత్తానికి 3 లేదా 7 ఉపవాసాలను పెట్టారు. చివరి ఉపవాసపు ఇఫ్తారి చేయుచుండగా , ఉపవాసంను వీడుటకు నోటిలో ఏదో వస్తువును వేసుకోగానే వెంటనే నేను కన్నులు తెరిచాను. నేను కన్నులు తెరిచి నాకు కనిపిస్తుంది, కనిపిస్తుంది అని అన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇఫ్తారీ చేయుచుండగా ఆ సమయంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. నేను కన్నులు తెరిచాను. నేను కన్నులు తెరిచి నాకు కనిపిస్తుంది అని అన్నాను. కాని ఆ అనారోగ్యం మరియు నిరంతరం దాని ప్రభావం వలన నా కన్ను ఒకటి చూపును మాత్రం కోల్పోయింది. దానిని గూర్చి వారు రజి ఇలా వివరించారు. ఈ క్రమంలోనే నా ఎడుమ కన్ను చూపు తగ్గిపోయింది. నేను దారిని చూడగలను. కాని ఆ కన్నుతో పుస్తకాన్ని చదవలేను. మూడు నాలుగా ఫీట్ల దూరంలో నాకు తెలిసిన వ్యక్తి ఉన్నచో నేను అతనిని గుర్తుపట్టగలను. కాని ఎవరైన అపరిచితుడు ఉన్నచో నాకు అతని ముఖము మసకబారినట్లుగా కనిపిస్తుంది. కేవలం కుడి కన్ను ఒక్కటే పని చేస్తుంది. కాని అందులో కూడ కురుపులు ఉన్నాయి. ఆ కురుపులు ఎంతగా బాధించేవనగా ఎన్నో రాత్రులు నేను ఆ బాధను తట్టుకోలేక మేలుకగానే ఉండేవాడిని. ఇది ఆరోగ్య స్థితి. అయినా కూడ వారి రజి విజ్ఞాన వంతమైన రచనలను చూడండి. అల్లాహ్ తాలా సహాయ సహకారాలు వారికి ఎలా అందాయో అర్థమవుతుంది.

మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నా ఉపాధ్యాయులతో ఇలా అన్నారు. అతని ఇష్టం మేరకు చదవగలడు. ఇతడు ఇష్టమొచ్చినంత చదవచ్చును. ఒకవేళ చదవక పోయినచో ఎలాంటి బలవంతం చేయకూడదు. ఎందుకనగా అతని ఆరోగ్యం చదువు ను అభ్యసించు స్థాయిలో లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే నాతో నీవు ఖుర్‌ఆన్ మజీద్ అనువాదంను, మరియు బుఖారి ని హజ్రత్ మౌల్వీ గారి ద్వారా నేర్చుకొనుము అని అనేవారు. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి వద్ద చదువుకొనుము. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటితో పాటు కొంత వైద్య చదువు కూడ నేర్చుకొనుము. ఎందుకనగా అది మన వంశ పారంపరమైన వృత్తివిద్య.

మొత్తానికి వారు రజి ఇలా తెలిపారు: ఈ విధముగా నా విద్యాభ్యాసం కొనసాగింది. వాస్తవానికి నా కంటూ సమస్య గలదు. ఎందుకనగా నాకు బాల్యం నుండే కేవలం కన్నుల బాధలు గాకుండా కాలేయ వ్యాధి కూడ సోకింది. అనేక ఇతర అనారోగ్య సమస్యలు కూడ గలవు. 6 నెలల పాటు నాకు పెసరు పప్పు నీళ్ళు లేదా ఇతర కూరగాయల నీళ్ళు ఇచ్చేవారు. దానితో పాటు నా కురుపు కూడ పెరుగుతూ పోయింది. రేడ్ ఆయివడ్ ఆండ్ ఆఫ్ మర్కరి కరుపు ప్రాంతంలో మాలిస్ కూడ చేసేవారు. అదే విధముగా గొంతు పై కూడ మాలిస్ చేసేవారు. ఎందుకనగా నా ఇతర జబ్బులు కూడ ఉండేవి. మొత్తానికి కన్నులు బాధించేవి. కాలేయ సమస్యలు, కురుపుల సమస్యలు ఉండేవి. వాటితో పాటు జ్వరం కూడ వచ్చేది. 6 మాసాల వరకు ఈ జ్వరం తగ్గేది కాదు. నా చదువును గూర్చి పెద్దలు కూడ ఇతడు చదువినంతగా చదవనీయండి ఎలాంటి ఒత్తిడికి గురి చేయకూడదు అని చెప్పేవారు. ఈ పరిస్థితులను మరియు నా విద్యా అర్హతలను గూర్చి ప్రతి ఒక్కరు అర్థం చేసుకోగలరని భావిస్తున్నాను.

మరొక సారి మా తాతా గారు హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ గారు రజియల్లాహ్ తాలా అన్‌హు నా ఉర్దూను పరీక్షించారు. ఆపై ఇప్పటికి నా వ్రాత సరిగాలేదన్నారు. నిజానికి ఆ కాలంలో నా చేతి వ్రాత ఎంత భయకరంముగా ఉండేదనగా ఎవరికి అర్థం అయ్యేది కాదు. కావున వారు నేను ఏమి వ్రాసానో తెలుసుకోవడం కోసం చాలా ప్రయత్నించారు. కాని వారు తెలుసుకోలేక పోయారు. మీర్ గారు చాలా కోపస్థులు. ఆ కోపంతోనే వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వెళ్ళారు. ఆ సమయంలో నేను కూడ ఇంట్లోనే ఉన్నాను. మేము ముందుగానే వారి స్వభావానికి భయపడేవారము. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. తాతాగారు. పైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఫిర్యాదు చేయుటకు వెళ్ళారు. కావున ఇప్పుడు ఏమవుతుందో అని ఇంకా భయం పెరిగింది. మొత్తానికి మీర్ గారు వచ్చారు. ఆపై హుజూర్ (అ)తో ఇలా అన్నారు. మహ్మూద్ విద్యాభ్యాసం పట్ల మీకు కొంత కూడ శ్రద్ధ లేదు. నేను అతని ఉర్దూను పరీక్షించాను. మీరు ఒకసారి అతని పేపరును చూడండి. ఎంత భయంకరముగా చేతి ఉన్నదనగా ఎవరు కూడ దానిని చదవలేక పోతున్నారు అని అన్నారు. మరల వారు అదే ఉత్సాహంతో మీరు పూర్తిగా అశ్రద్ధను చూపుతున్నారు. బాలుడి వయస్సు వృధా అయిపోతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మీర్ గారిని కోపంగా ఉండడాన్ని చూసి మౌల్వీ సాహెబ్‌ను పిలిపించండి అని అన్నారు. హుజూర్ (అ)కు ఏదైన సమస్య వచ్చినచో వెంటనే హుజూర్ (అ) హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజిను పిలిపించేవారు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్‌కు నేను అంటే చాలా ఇష్టం. వారు కూడ వచ్చారు. అలవాటు ప్రకారం తలను క్రిందికి వేసి ఒక ప్రక్కకు నిలబడ్డారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో ఇలా అన్నారు. మౌల్వీ సాహెబ్ నేను మిమ్ములను ఎందుకు పిలిపించాను అనగా, మహ్మూద్ వ్రాసిన వ్రాత చదువలేక పోతున్నాను అని మీర్ గారు అంటున్నారు. కావున అతనిని పరీక్షించాలని నేను నిర్ణయించుకున్నాను. అలా అంటూనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన కలంను తీసుకొని రెండు మూడు వరుసలలో

ఒక అంశాన్ని వ్రాసి ఇచ్చారు. ఆపై దీనిని చూసి వ్రాయుము అని అన్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకున్న పరీక్ష ఇది. నేను చాలా ఆలోచించి, జాగ్రతగా దానిని చూసి వ్రాసాను. మొదటి విషయమేమనగా ఆ అంశం చాలా పెద్దగా ఏమియు లేకుండెను. రెండవ విషయమేమనగా నేను కేవలం చూసి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయడమే నా పని. ఇది చాలా సులువు పని. ఎందుకనగా అసలు ప్రతులు ఎదురుగానే ఉంటాయి. కావున నేను నెమ్మది నెమ్మదిగా చూసి వ్రాసాను. అలీఫ్ మరియు బా అనే పదాలను చాలా జాగ్రతగా వ్రాసాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ పదాలను చూసి ఇలా అన్నారు. మీర్ సాహెబ్ గారిని చూసినచో నాకు బాధ కల్గుతుంది. నిజానికి చూసినచో ఈ బాలుడి వ్రాతను చూసినచో నా వ్రాతనే పోలినట్లుగా ఉన్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి గారు ముందు నుండే నా పక్షంలో ఉండేవారు. నాకు సహకరించుటకు ఎల్లప్పుడు అవకాశం కోసం ఎదురు చేస్తూనే ఉండేవారు. కావున వారు కూడ ఇలా అన్నారు. హుజూర్ ! మీర్ గారు అనవసరంగా భయపడుచున్నారు. నిజానికి చూసినచో ఇతని చేతి వ్రాత చాలా బాగున్నది అని పొగిడేవారు. మొత్తానికి నా పరిస్థితులు ఇవి. ఇలాంటి పరిస్థితులు ఉన్నచో నేను ఎలా ప్రాపంచిక విద్యను అభ్యసించగలను.

మరల వారు తమ విద్యాభ్యాసంను గూర్చి మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు:ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ నాతో ఇలా అన్నారు. మియాఁ నీకు నీవుగా చదువుకొనుటకు అనుకూలంగా నీ ఆరోగ్యం బాగలేదు. కావున నా వద్దకు వచ్చినచో నేను చదువుతూ ఉంటను. నీవు వింటూ ఉండవచ్చును. ఈ విధముగా వారు ప్రోత్సహించుతూ ముందుగా నాకు ఖుర్ఆన్‌ను నేర్పించారు. ఆ తరువాత బుఖారి చదువించారు. అంతేగాని వారు నాకు చాలా నెమ్మదిగా ఖుర్ఆన్ నేర్పించలేదు. ఆ విధానం ఏమిటనగావారు ఖుర్ఆన్‌ను చదువుతూ పోయేవారు. ఆ వెను వెంటనే ఆయా సూక్తులకు అనువాదంను చదివేవారు. ఏద్దైన విషయం ముఖ్యమని భావించినచో తెలియజేసేవారు. లేనిచో చాలా త్వరగా చదువించేవారు. వారు కేవలం 3 నెలలోనే నాకు ఖుర్ఆన్ మజీద్ మొత్తాన్ని నేర్పించారు. ఆ తరువాత కొన్ని సెలువులు పడేవి.హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత వారు రజి నాతో ఇలా అన్నారు. నా వద్ద బుఖారిని పూర్తిగానైన చదువుము. వాస్తవానికి నేను వారితో ఇలా అనే వాడిని. అనగా ఖలీఫ అవ్వల్‌తో ఇలా అన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాతో ఇలా అనేవారు. మౌల్వీ గారితో ఖుర్ఆన్ మరియు బుఖారిని చదువు కొనుము. కావున నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలలోనే వారు రజితో ఖుర్ఆన్ మరియు బుఖారి ని చదవడం ప్రారంభించాను. అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చేవాని కాదు. అదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మార్గదర్శకం మేరకు నేను వారి నుండే చదవడం ప్రారంభించాను.

మరల ఇలా తెలిపారు: మొత్తానికి నేను వారి నుండి వైద్యవిద్యను కూడ అభ్యసించాను. ఖుర్ఆన్ కరీం విశ్లేషణను చదివాను. ఖుర్ఆన్ కరీం విశ్లేషణను వారు కేవలం రెండు నెలలోనే పూర్తి చేయించారు. వారు రజి నన్ను తమ వద్ద కూర్చొబెట్టుకునేవారు. అప్పుడప్పుడు సగం పార అప్పుడప్పుడు పూర్తిగా ఒక పారను అర్థంతో పాటు చదివి వినిపించేవారు. కొన్ని కొన్ని సూక్తులకు వివరణ కూడ తెలిపేవారు. అదే విధముగా వారు రజి బుఖారి ని కూడ రెండు మూడు నెలలోనే పూర్తిగా చదివించారు. ఒకసారి రమజాన్ మాసంలో వారు రజి పూర్తి ఖుర్ఆన్ బోధనలు చేశారు. ఆ బోధనలలో నేను కూడ పాల్గొన్నాను. కొన్ని అరబి పత్రికలు కూడ నేను వారి రజి నుండి చదవడం నేర్చుకున్నాను. ఇవి నా విద్యా అర్హతలు.

(అల్ మౌవూద్ , అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 532-537)

తమ మొదటి ఉపన్యాసం మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి మెచ్చుకొను విషయంను గూర్చి ఇలా తెలిపారు. మా ఉపాధ్యాయులు ఒకరు ఉన్నారు. నేను ఎప్పుడు పాఠ్యాశంను బోధించిన వారు తప్పకుండా అందులో పాల్గొనేవారు. కాని వారికి భిన్నముగా నా మరో ఉపాధ్యాయులు ఉన్నారు. ఎప్పుడైన వారు పాఠ్యాశంను బోధిస్తుండగా వచ్చినచో ముందుగా ఆ ఉపాధ్యాయుడు మస్జిద్‌కు వచ్చి వారు బోధిస్తుండగా చూసి వెళ్ళిపోయేవారు. అంతేగాకా అతని బోధనలను ఇంతకు ముందే విన్నాను కావున మళ్ళి ఎందుకు వినాలి అని అనేవారు. కాని నేను వారి శిష్యుడనే అయినను వారికి నా పట్ల ఉన్నటు వంటి సదాభిప్రాయం వలన తప్పకుండా పాల్గొనేవారు. మరల ఇలా తెలిపేవారు. నేను ఎందుకు అతని బోధనలను వింటాను అనగా అతని బోధనల ద్వారా ఖుర్ఆన్ యొక్క క్రొత్త విషయాలు తెలుసుకో గల్గుతాను. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం. కొందరికి చిన్న వయస్సు ఉన్నా కూడ వారికి ఖుర్ఆన్ ఆంతర్యములను నేర్పించడం జరుగుతుంది. అవి ఇతరుల ఆలోచనలకు కూడ అందని స్థాయిలో ఉంటాయి. వాస్తవమేమనగా, అల్లాహ్ తాలా వారి రజిను ముస్లేహ్ మౌవూద్‌గా నిలబెట్టుచున్నాడు. అందుకే స్వయముగా అతడే విద్యను నేర్పుచున్నాడు. మొత్తానికి మరల వారు ఇలా తెలిపారు: ఆ మస్జిద్‌లో సుమారు మస్జిద్ అక్సాను గూర్చి మాట్లాడుతున్నారు. 1907వ సం॥లో నేను మొదటి సారిగా ప్రజాముఖముగా ప్రసంగించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలోనే, వారి మరణానికి ఒక సంవత్సరం ముందునాటి విషయం ఇది. జల్సా కొనసాగుచున్నది. చాలా మంది ఏకమయ్యారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ కూడ ఉన్నారు. నేను లుఖ్మాన్ అధ్యాయపు రెండవ విభాగంను చదివాను. ఆ తరువాత విశ్లేషణను వివరించాను. ఆ సమయంలో నా పరిస్థితి ఎలా ఉన్నదనగా, అంతకు ముందు నేను ఎన్నడు కూడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించలేదు. ఆ సమయానికి నా వయస్సు కూడ కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. ఆ సమావేశంలో హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ కూడ ఉన్నారు. అంజుమన్ సభ్యులు కూడ ఉన్నారు. అనేక మంది ఇతర మిత్రులు కూడ ఉన్నారు. నేను లేచి నిలబడగానే నా కన్నుల ముందు చీకటి కమ్మినట్లు అయ్యింది. కావున నా ముందు ఎవరు కూర్చున్నారో, ఎవరు కూర్చోలేరో నాకు అర్థం కాలేదు. మొత్తానికి 30 నిమిషాలు లేదా 45 నిమిషాల వరకు ప్రసంగం కొనసాగింది. నేను ఉపన్యాంను పూర్తి చేసి కూర్చున్న తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్‌హు లేచి నిలబడి ఇలా అన్నరు. మియాఁ నేను నీకు శుభాకాంక్షలు తెల్పుచున్నాను. నీవు ఎంతో గొప్పగా ప్రసంగించావు. నేను నిన్ను సంతోష పెట్టుటకు చెప్పడం లేదు. ఖచ్చితముగా చాలా బాగుందని నేను నీకు నమ్మకంగా చెబుతున్నాను అని అన్నట్లుగా నాకు గుర్తున్నది.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 22, పుట 472-473)

మొత్తానికి అల్లాహ్ తాలా వారికి ఎంతటి విజ్ఞానాన్ని అనుగ్రహించాడనగా, వారి 52 సంవత్సరాల జీవితం ఇందుకు ఒక సాక్ష్యం. ఆధ్యాత్మిక పరమైన అంశాలైనను, ప్రపంచిక పరమైన అంశాలైనను ఎప్పుడైన వారిని ఆయా అంశాలపై ప్రసంగించమని లేదా వ్రాయమని కోరినచో వారు ఆ అంశంలో పులకించునట్టి విజ్ఞానపు నదులను ప్రవహింప జేసేవారు. అనేక సార్లు వారి ఉపన్యాసాలను అన్యులు కూడ ప్రశంసించారు. ప్రజల ముందే వారిని పొగిడినట్లుగా రికార్డు కూడ గలదు. వార్త పత్రికలు కూడ ఈ అంశాలను ప్రచురించాయి. అలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తి గావించబడినట్లుగా ఈ అంశాల ద్వార తెలుస్తుంది. మొత్తానికి వారి లెక్చర్, జుమా ప్రసంగాలు చాలా విలువైన ఖజానాలు. వేలాది పుటలలో భద్రపర్చడం జరిగింది. సుమారుల ఒక లక్ష పేజీలలో ఉండవచ్చును. ఆంగ్లం మరియు ఇతర అన్య బాషలలో కూడ వాటిని అనువాదించుచున్నారు. వాటినుండి లబ్ధి పొందడం కూడ మన బాధ్యతయే.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు తమను తాముగా ముస్లేహ్ మౌవూద్ గా ప్రకటించు విషయంను గూర్చి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతని కరుణ వలన ఆ భవిష్యవాణి పూర్తి గావాలని చాలా కాలం నుండి ఎదురుచూస్తున్నారు. అల్లాహ్ తాలా ఆ భవిష్యవాణిని గూర్చి తన దైవవాణులు మరియు సువార్తవాణుల ద్వారా నాకు ఈ విధముగా తెల్పినాడు. ఆ భవిష్యవాణి నా ద్వారా పూర్తిగావించబడింది. నేడు ఇస్లాం శత్రువులపై అల్లాహ్ తాలా సంపూర్ణమైన నిదర్శనాన్ని చూపించాడు. వారిపై ఈ విషయాన్ని

స్పష్టపరిచాడు. ఇస్లాం దేవుని స్వచ్ఛమైన ధర్మమని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని నిజమైన సందేశ హరులని మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ అల్లాహ్ తాలా నుండి పంపబడిన అవతారుడని, ఇస్లాం అసత్యమని పలుకువారే అసత్యులని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించువారే అబద్దాల కోరులని తెలిపాడు. అల్లాహ్ తాలా ఈ వైభవోపేతమైన భవిష్యవాణి ద్వారా ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక సజీవ నిదర్శనాన్ని ప్రజల ముందు బహిర్గత పర్చినాడు.

ఏ వ్యక్తికి సాధ్యం. 1886లో అనగా నేటికి పూర్తిగా 58 సంవత్సరాలకు పూర్వం" అనగా వారు ప్రసంగించుచున్న సమయం నాటికి పూర్తిగా 58 సంవత్సరాలు నిండాయి. " తన వైపు నుండి ఒక వార్తను అనగా 9 సంవత్సరాల వ్యవధిలో తనకు ఒక కుమారుడు జన్మించునని, అతడు త్వర త్వరగా పెరుగునని, ప్రపంచ నలు మూలల వరకు ప్రాముఖ్యతను సంతరించుకొనునని, అతడు ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేర్లను ప్రపంచంలో వ్యాపింప జేయునని, అతడు ప్రాపంచిక, ధార్మిక విజ్ఞానంతో అనుగ్రహించబడునని, అతడు దైవానికి నిలువెత్తు సాక్షిగా నిలుచునని, ఫలితముగా అతడు దేవుని శక్తికి, సామీప్యతకు, అతని దయకు ఒక సజీవ నిదర్శనంగా నిలుచునని ఎవరైన ప్రకటించగలరా?. ఈ ప్రకటనను ప్రపంచంలోని ఏ వ్యక్తి కూడ తన వైపు నుండి చేయలేడు. అల్లాహ్‌యే అతనికి ఈ వార్తను అందించాడు. ఆపై అతడే స్వయముగా ఆ వార్తను పూర్తిగావించాడు. అది కూడ ఈ వ్యక్తి ప్రాణాలతో ఉంటాడా! సుదీర్ఘ జీవితాన్ని పొందుతాడా? అని అయోమయంలో డాక్టర్లు చేతులు ఎత్తివేసిన వ్యక్తి ద్వారా పూర్తి చేశాడు. " డాక్టర్లు బ్రతుకడు అని చెప్పిన వ్యక్తి ద్వారా పూర్తి గావించాడు.

మరల వారు తమ ఆరోగ్య పరిస్థితిని గూర్చి ఈ విధముగా తెలిపారు: " బాల్యంలో నా ఆరోగ్యం ఎంతగా క్షీణించినదనగా, ఒకానొక సందర్భములో డాక్టర్ మిర్జా యాకూబ్ భేగ్ గారు నా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇతనికి క్షయ వ్యాది సోకింది కావున ఇతనిని ఏదైన పర్వత ప్రాంతానికి పంపించండి అని సూచించారు. " టీ.బి కారణంగా " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ నన్ను షీమ్లాకు పంపించారు. కాని నేను అక్కడికి వెళ్ళినాక ఇంకా నిరుత్సాహా పడ్డాను. అందువలన నన్ను మరల త్వరగా ఇంటికి రప్పించారు. " మరల ఇలా తెలిపారు. " మొత్తానికి ఒక్క రోజు కూడ ఆరోగ్యం సరిగా లేని వ్యక్తిని అది కూడ అతని ద్వారా తన భవిష్యవాణిని పూర్తి చేయాలనే ఉద్దేశంతో, మరియు ఇస్లాం అహ్మదియ్యత్ యొక్క సత్యతకు నిదర్శనంగా ప్రజల ముందు నిలబెట్టాలనే ఉద్దేశంతో అల్లాహ్ తాలా సజీవంగా కాపాడుతూ వచ్చాడు. పైగా నాకు ప్రపంచిక పరమైన విజ్ఞానం అంటూ ఏమి లేదు. కాని అల్లాహ్ తాలాయే తన దేవదూతల ద్వారా నాకు ఆ విజ్ఞానాన్ని నేర్పించాడు. ఏ మానవుని మేథస్సుకు తట్టని ఎన్నో పవిత్ర ఖుర్ఆన్ ఆంశాలను అదు నాకు నేర్పించాడు. అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించినటు వంటి విజ్ఞానం అది నా యదలోని ఆధ్యాత్మిక చెలిమ నుండి పుట్టకొచ్చింది. అది కూడ అపనమ్మకం, అనుమాన స్పదంగా కాకుండా ఖచ్చితమైన, నమ్మకమైన విజ్ఞానంతో కూడిన చెలిమ. నేను ఈ ప్రపంచం మొత్తానికి చాలేంజ్ ఇస్తున్నాను. ఒకవేళ ఈ ప్రపంచంలో అల్లాహ్ తాలా ఏ వ్యక్తికైన తన వైపు నుండి ఖుర్ఆన్ విజ్ఞానాన్ని అనుగ్రహించినట్లుగా ప్రకటించుకున్నచో నేను ప్రతి రోజు అతనితో పోటి పడుటకు సిద్ధముగా ఉన్నాను. " కాని ఎవరు కూడ పోటి రాలేక పోయారు. " కాని నాకు తెలుసు. నేడు ఈ ప్రపంచంలో దైవం తనకు తానుగా ఖుర్ఆన్ విజ్ఞానాన్ని అనుగ్రహించి వ్యక్తిగా నేను తప్ప మరెవ్వరు కూడ లేరు.

అల్లాహ్ తాలా నాకు ఖుర్ఆన్ విజ్ఞానంను అనుగ్రహించాడు. నేటి కాలంలో అతడు ఈ ప్రపంచానికి ఖుర్ఆన్‌ను నేర్పించడానికి నన్ను ఉపాధ్యాయుడిగా నియమించాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ నామములను ప్రపంచ నలు మూలలకు వ్యాపింప జేయుటకు మరియు ప్రపంచంలో ఇస్లాంకు పోటిగా ఉన్నటు వంటి అసత్య ధర్మాల వారందరిని శాశ్వతముగా ఓడించుటకే అల్లాహ్ తాలా నన్ను నిలబెట్టాడు.

వారు రజి ఈ కర్తవ్యాన్ని నెరవేర్చినారు. వారి కాలంలోనే ఖుర్ఆన్ మజీద్ అనేక భాషలలోకి అనువాదించబడింది. అసంఖ్యాముగా కాకున్నను ఎక్కువ సంఖ్యలో ప్రచురించబడ్డాయి. ఆ కార్యమునే నేటికి కొనసాగిస్తూ రావడం జరుగుతుంది. వారి జీవిత కాలంలోనే 17, 18 భాషలలో ఖుర్ఆన్ అనువాదించ బడింది. అదే విధముగా ఇస్లాం ప్రచారం ప్రపంచ నలుమూలల వరకు కూడ వారి కాలంలోనే చేరింది.

మరల ఇలా తెలిపారు: " ప్రపంచీకులు ఎంతగానైన ప్రయత్నించుకోవచ్చును. వారు తమ శక్తి సామర్థ్యములన్నింటిని ఏకం చేసుకున్నను. క్రైస్తవ చక్రవర్తులు, వారి ప్రభుత్వాలు ఏకమైనను. యూరప్ మరియు అమెరికా కూడ కలిసి పోయినను, ప్రపంచంలో ఉన్నటు వంటి సంపన్న వర్గాలన్ని, దేశాలన్ని ఏకమైనను వారు నన్ను నా ఈ లక్ష్యంను నెరవేర్చకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించినా కూడ నేను మరల అల్లాహ్ ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. వారు నా ప్రత్యర్థిత్వంలో అపజయమే పొందెదరు. దేవుడు నా దుఆలు మరియు ప్రణాళికల ముందు వారి ఎత్తుగడలను, వారి ప్రయత్నాలన్నింటిని నాశనం చేయును. అల్లాహ్ తాలా నా ద్వారా నా శిష్యులకు నన్ను అనుసరించేవారికి ఈ భవిష్యవాణి సత్యతను ప్రదర్శింప జేయుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు కొరకు వారి త్యాగాల కొరకు ఇస్లాం గౌరవాన్ని నిలబెట్టడం కోసం ప్రపంచంలో ఇస్లాం మరల పూర్తి వైభవంగా స్థిరపడు నంత వరకు మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచీకులందరు సత్య ప్రవక్తగా స్వీకరించనంత వరకు ఈ ప్రపంచాన్ని వదిలి వేయడు. "

(అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 613-614)

కావున ఈ భవిష్యవాణి పూర్తి గావించబడింది. వారు రజి తమ కాలంను కూడ పూర్తి చేశారు. కాని భవిష్యవాణి పదాలు ఎప్పటికి శాశ్వతముగా ఉంటాయి. ఇన్షా అల్లాహ్ ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యం నెరవేరనంత వరకు, ఇస్లాం పతాకం ప్రపంచ మంతట ఎగరవేయనంత వరకు ఈ పదాలు కొనసాగుతూనే ఉంటాయి. కావున మనం గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ భవిష్యవాణి లక్ష్యాన్ని మనం మన దృష్టి యందుంచుకున్నప్పుడే మనం ఈ జల్సాలను నిర్వహించుకోవడంలో అర్థం ఉంటుంది. అనగా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవాన్ని, మర్యాదను ప్రపంచంలో స్థాపింపజేయడం, ప్రపంచానికి ఇస్లాం యొక్క సత్యతను తెల్పి అందరిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రిందికి తీసుకరావడం వంటివి. నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు గాకుండా మరెవ్వరు కూడ ఇస్లాం పతాకంను ప్రపంచంలో మరొకసారి ఎగరవేయలేరు, ఇస్లాంను ప్రపంచంలో వ్యాపింపజేయలేరు. అల్లాహ్ తాలా మనకు ఈ బాధ్యతను నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!

(ఆమీన్).

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

## దుఆల ప్రాధాన్యతను గూర్చి హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి గారు తెల్పిన కొన్ని సంఘటనలు

దుఆతో ఎలా గొప్ప గొప్ప కార్యములను నెరవేర్చవచ్చునో తెలుపుచు దుఆ ప్రాముఖ్యతను విస్తారముగా వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సారి ఇట్లనిరి. వారు మిస్మరిజం అనగా శ్రద్ధ విద్య గురించి కూడ తెలిపినారు. మిస్మరిజంలో నైపుణ్యం గల వారు కూడ ఈ విద్యతో ప్రజలలో కొన్ని మార్పులు సృష్టించెదరు. కాని అవి తాత్కాలికమై, వ్యక్తిగతమై యుండును. విప్లవాత్మకముగా కూడ ఎలాంటి ప్రయోజనములు కలిగే విధముగా యుండవు. కాని దుఆలను పూర్తి షరతులతో చేసినచో అవి జాతుల భవిష్యత్తును మార్చివేయగలవు.

దీని వివరణలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను తెలిపినారు. ఇది హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గురించి గలదు. నేను గత మూడు జుమాల కంటే ముందు కూడ హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు ఒక పీర్ వద్ద యుండి ఎలా సాధన చేసిరో తెలిపియుంటిని. కాని అనంతరం వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాంతో కూడ విశ్వాసము ఏర్పడెను. ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయిని గుర్తించిరి. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు పదాలలో దీని వివరణను ప్రస్తావింతును. శ్రద్ధ విద్యతో ఇతరునిపై ప్రభావము వేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ స్థాయి ఇచ్చేవారో దీని ద్వారా స్పష్టమగును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. శ్రద్ధ విద్య ఏమిటి? కొన్ని ఆటల పేరు మాత్రమే. కాని భూమ్యాకాశములను మార్చివేయ గల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు పూర్వమే బరాహీనె అహ్మదియ్య వ్రాసియుండిరి. అది సత్పురుషులలో పండితులలో చాలా ప్రాచుర్యం పొందినది. పీర్ మన్జూర్ అహ్మద్ గారు, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి తండ్రి సూఫీ అహ్మద్ జాన్ గారు ఆ కాలములో దైవప్రసన్నులలలో స్థానము పొందియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరపత్రమును చదివిన తర్వాత వారు ఉత్త ప్రత్యుత్తరమును వారితో ప్రారంభించిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో ముందుగానే నాకు తెలుపగలరని కోరికను వ్యక్తపరచిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా పర్యటించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించినది. సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండగా సూఫీ అహ్మద్ జాన్ గారు వెంట వచ్చిరి. వారు (సూఫీ అహ్మద్ జాన్ గారు) రత్తర్ ఛత్తర్ వారికి అభిమానిగా యుండిరి. గత సమీప కాలములో (వారు మాట్లాడుచున్న కాలములో) రత్తర్ ఛత్తర్ గారు భారతీయ మహాపురుషులలో చాలా గొప్ప స్థానము కలిగియుండిరి, ప్రాంతము మొత్తంలో ఖ్యాతి పొందియుండిరి. దైవభీతి, భక్తి శ్రద్ధలతో పాటు వారికి శ్రద్ధ విద్యలో చాలా నైపుణ్యము కలిగియుండిరి. వారు (పీర్ గారు) నమాజ్ చదివినప్పుడు వారు కుడి ఎడమ అనేక రోగులు వరుసలలో కూర్చునేవారు. నమాజ్ తర్వాత వారు సలాం త్రిప్పినప్పుడు కుడి ఎడమ ఊదేవారు కూడ. (దీని ప్రభావము పడేది. శ్రద్ధ విద్య ప్రభావముండును) తద్వారా రోగులకు స్వస్థత కలిగేది.

సూఫీ అహ్మద్ జాన్ గారు పన్నెండు సంవత్సరములు ఈ పీర్ గారి శిష్యరికము పొందిరి, వారు గిర్ని తిప్పించుకున్నారని నేను గత ఖుత్బాలో తెలిపియుంటిని. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మార్గములో సూఫీ అహ్మద్ జాన్ గారు ఇట్లు వేడుకొనిరి. నేను ఎన్నో సంవత్సరములు రత్తర్ ఛత్తర్ వారి సేవ చేసినాను. పలితముగా అక్కడి నుండి నాకెంత శక్తి లభించెననగా నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై నేను శ్రద్ధ వేసినచో (మిస్మిరిజం చేసినచో) అతడు అప్పటికిప్పుడే పడిపోవును చూడగలరు. ఇది వినగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలిచి, తన కర్ర కోణముతో భూమిపై ఒక చిహ్నమును ఏర్పరచుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రత్యేక ఉద్రేక స్థితి ఏర్పడినప్పుడు ఏదో తవ్వుచున్నట్లు ఇలా భూమిపై నిదానముగా తన కర్రను రాకేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిరి. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగి, కర్రతో ఇదే విధముగా భూమిని తవ్వడం మొదలు పెట్టి, ఇట్లనిరి. సూఫీ గారు! అతడు పడిపోయినచో దీనితో మీకేమి ప్రయోజనము కలుగును? అతనికేమి ప్రయోజనము కలుగును ? వారు (సూఫీ గారు) నిజముగనే దైవ సన్నిహితులు అయినందున అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెను. అందుకే ఈ విషయము వినగానే వారిపై ప్రభావము చూపెను. నేడు నేను ఈ విద్య నుండి పశ్చత్తాపము తెలుపుచున్నానను, ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకర్థమైనదని వారనిరి. అనంతరం ఈ విద్య ఇస్లాంకు ప్రత్యేకమైనది కాదు, ఎవైహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎవరైనా హిందువు, క్రైస్తవుడు ఈ విద్యలో నైపుణ్యం పొందగోరినచో పొందవచ్చును. అందుకే నేటి నుండి నా అభిమానులు ఎవరు కూడ దీనిని ఇస్లాం భాగముగా భావించకూడదు. కాని ప్రాపంచిక విద్యగా బావించి చేయదలచినచో చేయవచ్చునని వారొక కరపత్రము జారీ చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెనని నేను చెప్పియుంటిని. ఇందుకు మన వద్ద ఒక ఆశ్చర్యకర సాక్ష్యము గలదు. అదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ప్రకటన చేయక పూర్వము బరాహీనె అహ్మదియ్య మాత్రమే వ్రాసి యుండిరి. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ అగునని వారు అర్థము చేసుకొనిరి. తాను ఏదో ఒక ప్రకటన చేయుదునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కూడ అప్పటికి తెలియలేదు. ఆ రోజులలోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరములో ఒక పద్య పంక్తి వ్రాసిరి. గతములో కూడ నేనీ పంక్తిని ప్రస్తావించినాను.

**హం మరీజొంకి హై తుమీపే నిగాహ్ తుమ్ మసీహా బనో ఖుదా కే లియే**

అనగా మా లాంటి రోగులకు మీరే ఆశాదీపం. దేవుని నామమున మీరు మా కొరకు మసీహా (వైద్యులు)గా మారగలరు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. వారు దైవ స్వప్నములు చూసేవారని ఈ విషయము తెలుపును. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ కాబోవుచున్నాడని అల్లాహ్ తాలా వారికి తెలిపియుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే వారు మృతి చెందిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయుదురు వారిని విశ్వసించుటలో మీరు ఆలస్యము చేయకూడదని వారు సంతానాన్ని ఆదేశించియుంటిరి. వారి గురించి మరింత పరిచయము ఏమనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వివాహము కూడ వారి కుటుంబములో అయినదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వ్రాసిరి.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 101 నుండి 103)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు వారి అల్లుడు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట ఏ స్థాయి కలిగి యుండును. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట నిలువలేదు. అల్లాహ్ తాలా ప్రసాదించిన సంకల్ప శక్తిలో మానవుని సంకల్పశక్తిలో చాలా వ్యత్యాసముండును. (ఏ మస్జిద్‌లో వారు ఖుత్బా ఇచ్చుచుండిరో ఇట్లనిరి) ఇదే మస్జిద్ ముబారక్‌లో అనగా పై కప్పున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చునే వారు. ఒక సారి వారు సమావేశములో ఉపస్థితులై యుండగా లాహోర్‌లో ఏదో ఒక కార్యాలయములో కోశాధికారిగా పని చేయుచున్న హిందువు వ్యక్తి మిస్మరిజంలో మంచి నిపుణైడు యుండెను. నేను మిర్జా గారి మీద మిస్మరిజం చేయడంతో వారు సమావేశములో నృత్యము చేయుదురు, తద్వారా (నవూజుబిల్లాహ్) ప్రజల ముందు వారికి అవమానము

**అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మొకరిల్లుతును.

జరుగునని ఒక వివాహ బృందముతో అతడు ఖాదియాన్‌కు వచ్చెను. ఈసంఘటనను స్వయముగా ఆ హిందువు ఒక అహ్మదీకి వినిపించెను. ఈ పుస్తకము ఫలానా హిందువుకు ఇవ్వగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్‌కు చెందిన ఈ అహ్మదీతో తన పుస్తకము పంపిరి. ఆ అహ్మదీ మిత్రులు ఆ పుస్తకము అందించిరి. హజ్రత్ గారు తమ పుస్తకము మీకెందుకు పంపినారు, మీకు వారితో గల సంబంధమేమిటని అతనితో ప్రశ్నించిరి. అప్పుడు ఆ హిందువు తన సంఘటన వినిపించెను. నాకు మిస్మరిజంలో ఎంత పైపుణ్యత గలదనగా నేను ఒక తాంగాలో కూర్చొని ఒక వ్యక్తిపై శ్రద్ధ వేయగా నేను శ్రద్ధ వేసిన వ్యక్తి తాంగా వెనుక పరుగెత్తుకుంటూ వచ్చును. వాస్తవానికి నేను తెలియదు అతడు నాకు తెలియదు. ఇంకా అతడిట్లు తెలిపెను. ఆర్యా మతమునకు విరుద్ధముగా అనేక పుస్తకములు వ్రాసినారని మిర్జా గారి గురించి ఆర్యులు, హిందువుల నుండి నేను వనియుంటిని. నేను మిర్జా గారి మీద మిస్మరిజం ద్వారా ప్రభావము వేయుదనని సంకల్పించితిని. వారు సమావేశములో కూర్చొనియుండగా వారిపై శ్రద్ధ వేసి వారి అభిమానుల ఎదుట వారికి అవమానము కలిగింతును. నేనొక వివాహము సందర్భమున ఖాదియాన్ వెళ్లినాను. సమావేశము జరుగుచుండెను. ద్వారము వద్ద కూర్చొని నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. వారు (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను శ్రద్ధ వేయగా ఎలాంటి ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టినదని నేను భావించితిని. అందుకే గతము కంటే అధికముగా నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. అయినను వారిపై ఎలాంటి ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నమైయుండిరి. వారి సంకలప్పశక్తి ఇంకా గట్టిగా యున్నదని నేను ఆలోచించితిని. కనుక నాకు తెలిసినదంతయును ఉపయోగించి నా సర్వ శక్తిని ఉపయోగించినాను. కాని నేను నా శక్తినంతటిని ఉపయోగించి కూర్చొనగా ఒక పులి నా ముందు కూర్చొని యున్నది, అది నాపై దాడు చేయదలచినట్లు నేను చూచినాను. (ప్రతి సారి ఒక పులి కనిపించేది. కాని చివరి సారి ఆ పులి దాడి చేయదలచినదని కూడ ప్రస్తావన గలదు. ఏది ఏమైనపకప్పటికి అతడిట్లనెను.) నేను భయపడి నా పాదరక్షలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తన అనుచరులతో అనిరి. అందుకే ఒక వ్యక్తి మెట్ల నుండి నా వెనుక క్రిందికి దిగెను. అతడు మస్జిద్ సమీపములో యున్న కూడళిలో నన్ను పట్టుకొనెను. అప్పుడు నేను చాలా భయానికి గురి అయినందున పట్టుకొనువారితో నేనిట్లంటిని. నా మెదడు పని చేయడం లేదు, ఇప్పుడు నన్ను వదిలిపెట్టుము. తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదును. కనుక అతన్ని వదిలివేయబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వ్రాస నాతో పొరపాటు జరిగినది, నేను మీ స్థాయిని గుర్తించలేకపోయిననానని అనెను. కనుక మీరు నన్ను క్షమించగలరు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మియా అబ్దుల్ అజీజ్ ముఘల్ లాహోర్ వారు ఇట్లు వినిపించేవారు. (వారి వంశీయులైన అనేకులు ఇక్కడ కూడ యున్నారు) మిర్జా గారికి మిస్మరిజం తెలుసు, ఈ విద్యలో వారు నీ కంటే ఎక్కువున్నారని నీవెందుకు భావించలేదని నేను ఆ హిందును అడిగినాను. అతడిట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మిస్మరిజం కొరకు శ్రద్ధ అనవార్యము. ఈ పని పూర్తి నిశ్వబ్దము, మౌనమును కోరును. కాని మిర్జా గారు మాట్లాడుచుండిరి. అందుకే వారి సంకత్పశక్తి పృథ్వీది కాక ఆకాశానిదని నేను గ్రహించినాను. మరో సందర్భమున జాతి అభివృద్ధి కోసం మన బాధ్యతలను ప్రస్తావించుచు, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధార్మిక వ్యవహారములలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్థాయిని గూర్చి ఎంత పౌరుషంగా యుండేవారో తెలియజేయుచు ఇలా తెలిపిరి.

జాతి అభివృద్ధి కోసం పాటించవలసిన సూచనలు ఏమిటనగా సిద్ధాంతంలోనైన, వ్యవహారికంలోనైన ప్రతి ఒక్కరు నిజాయితిని అలవర్చుకొనవలెను. కేవలం మసీహ్ మరణంను విశ్వసించి మరియు మాకు ఇదియే సరిపడునని తెల్పుకోవడం సరికాదు. బదులుగా మసీహ్ మరణ వ్యవహారమును దృష్టి యందుంచుకొనుచు మనము దానిని ఎందుకు విశ్వసించాలి అని ఆలోచించుము. మనకు మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు నష్టమేమిటినగా ప్రథమముగా మపీహ్ సజీవ సిద్ధాంతము వలన హజ్రత్ ఈసా అలైహిస్సాలాం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారగుదురు. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి గొప్ప ప్రవక్త మరెవ్వరు లేరు, ఇకపై ఉండరు కూడ. మరియు మసీహ్ సజీవ సిద్ధాంతము స్వీకరించడం వలన ప్రపంచ నలుమూలలను వాస్తవముగా సంస్కరించినటువంటి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మసీహ్ ఆధిక్యతను సంతరించిన వారగుదురు. ఇది ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధం. మసీహ్ ముహమ్మద్ ప్రవక్తసల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారనే ఆలోచనను ఒక్క క్షణం కోసమైన మన హృదయంలో కల్గనీయలేము. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిలో సమాధి కాగా హజ్రత్ ఈసా అలైహిస్సాలాం మాత్రం నాలుగవ ఆకాశంపై సజీవంగా ఉన్నారు అనే నమ్మకం ఇస్లాంను ఎంతగానో కించపర్చినట్లవుతుంది.

మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు రెండవ నష్టం ఏమిటనగా దాని ద్వారా దేవుని ఏకత్వానికి కలంకం ఏర్పడును. ఈ రెండు నష్టాల దృష్ట్యనే మనము మసీహ్ మరణ వ్యవహారంలో శ్రద్ధ కనబర్చుతున్నాము. ఒక వేళ ఈ రెండు నష్టాలు లేనిచో మసీహ్ ఆకాశంలో ఉన్నను, లేదా భూమిలో ఉన్నను మనకు ఎలాంటి సంబంధము యుండేది కాదు. కాని అతని ఆకాశ జీవితం మూలంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవమానం కలుగుతుంది, ఏకేశ్వర ఆరాధనలో మార్పు కలుగుతుంది. ఇట్టి నేపథ్యంలో మనము ఎలా ఆ సిద్ధాంతమును భరించగలము. అంతేగాక మసీహ్, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న గొప్పవారు అనే సిద్ధాంతమును విశ్వసించాలి అనే వాక్కును కూడ వినుటకు మేము సిద్ధంగా లేము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెలిపిరి. ఏప్పుడైనా సాధారణ అహ్మదీయులు మసీహ్ మరణం గూర్చి చర్చించు చున్నప్పుడు, ఆధారాలను ప్రవేశపెడుచున్నప్పుడు వారిలో ఉత్సాహం కల్పించక పోవడమే గాక, వారు ఈ ఆంశంపై చర్చను జరుపు సందర్భము ఎలా ఉండుననగా సాధారణంగా ముచ్చటిస్తున్నట్లు ఉండడాన్ని మనము చూస్తుంటాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆంశంపై చర్చజరుపుచున్నప్పుడు వారు ఉద్రేకము వలన కంపించేవారు. మరియు వారి సంభాషణలో ఎంత వైభవం కన్పించేదనగా వారు మసీహ్ సజీవ సిద్ధాంతాన్ని ముక్కలు, ముక్కలు చేయుచుండేవారు. ఆ సందర్భములో వారు పూర్తిగా ప్రకోపానికి లోనయ్యేవారు. అంతేగాక ప్రపంచ అభివృద్ధిలో ఆటంకముగా నున్న ఈ బరువైన రాయిని నేను తీసి దూరంగా విసిరివేయుచున్నాను మరియు ప్రపంచం అంధకారంలో మునిగిపోగా నేను దానిని ఉషోదయంలోనికి తీసుకవెళ్తున్నానన్న ధోరణిని చాలా ఉత్తేజంతో తెల్పేవారు. వారు ఈ ఆంశంపై ఎప్పుడు ఉపన్యసించినను వారి వాక్కులో ఒక ప్రత్యేకమైన ఉత్తేజం కన్పించేది. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంపై మసీహ్ ఆసీనుడై ప్రవక్త గారి గౌరవ, మర్యాదలను ఆక్రమించుకున్నందున మసీహ్ నుండి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంను, గౌరవ మర్యాదలు స్వాదీన పర్చుకుంటున్న దృశ్యంను తలపింపజేసేవారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు." (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపవాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:-

" హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఅలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఘదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జాముున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్ధతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫ్తార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక్ అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమేఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అభిలాషులు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 14 APR 2022 Issue No. 15.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్ఛవ్యాధి గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

**ఉపవాస వ్రతం:-**

అరబీ భాషలో ఉపవాసమును లేదా రోజాను "సౌమ్" అని అంటారు. సౌమ్ అనగా అనవసరపు విషయాలను మాట్లాడకుండా, అన్నపానియాలు సేవించకుండా ఉండటం అని అర్థం. ధర్మ శాస్త్రము ప్రకారము. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానియాలను, దురలవాట్లను, చెడు సహవాసాలను వదిలివేయడం అని భావం.

ఉపవాసము ఒక నియమబద్ధమైనదై పవిత్రతను వృద్ధి పర్చును. ఆత్మియాభివృద్ధి కోరువారికి ఇది సులభసాధనము. ఉపవాసము ఉన్న వ్యక్తి దేవుని సర్వ కృపావరముల విషయమై తెలసినవాడు కాగలడు. అట్టి కృపావరములను లాభదాయకమైన రీతిని ఉపయోగించుకొనుటకు ఈ ఉపవాసము ఎంతో ఉపకరించును.

**ఉపవాస ఆదేశం:-**

హిజ్రి శకం ప్రారంభమైన 18 నెలలకు మదీనాలో ముస్లింలు రమజాన్ మాసము నందు ఉపవాసాలను విధిగా (పర్జ్‌గా) పాటించాలని ఆదేశం వచ్చింది.
***" యా అయ్యు హల్లజీన ఆమనూ కుతిబ అలైకుముస్సియామ్ "*** ( బఖ్రాహ్: 183)

అనువాదం: ఓ విశ్వాసులారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది.

రమజాన్ మాసంలో ఉపవాసములను పాటించడం తప్పనిసరి. ఈ విషయమును పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీసులలో స్పష్టముగా పేర్కొనబడింది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం షాబాన్ మాసపు చివరిలో రమజాన్ ప్రాముఖ్యతను తెల్పుచూ ఒకసారి ఇలా ప్రసంగించిరి:

" ప్రజలారా! మీ కోసం ఎంతో శుభప్రదమైన , ఉన్నతమైన ఒక మాసము వస్తుంది. ఆ మాసములో వేయి నలల కన్న ఉత్తమమైన ఒక రేయి గలదు. దేవుడు ఆ మాసములో మీకు ఉపవాసములను పాటించుటను విధిగావించెను"

(బైహఖీ)

**ఉపవాస ప్రాముఖ్యత:-**

పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం ఉపవాస వ్రతం దైవ గ్రంథాలన్నింటిలోను విధిగా నిర్ణయించ బడింది. మానవుని మానసికి, ఆధ్యాత్మిక శిక్షణలకు, ఉపవాస వ్రతానికి ఒక ప్రత్యేక అనుబంధము గలదు. అందుకే అల్లాహ్ తాలా ప్రతి యుగంలో తన దాసుల శిక్షణ కోసం ఉపవాసమును పాటించుటను విధిగా నిర్ణయించాడు దీనికి మరేలాంటి ఆరాధన కూడ ప్రత్యామ్నాయ ఆరాధన కాజాలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాస వ్రత ప్రాముఖ్యతను తెల్పుచూ ఇలా బోధించిరి.

" ఏ వ్యక్తి అయినా ధర్మశాస్త్ర పరమైన కారణం లేకుండా రమజాన్ మాసములోని ఒక్క ఉపవాసమునైన వదిలి వేసినచో అతను ఆ తరువాత జీవితాంతము ఉపవాసములు పాటించినను అవి వదిలి వాటికి సమానం కాజలవు. " (తిర్మిజి, అబూదావూద్).

**ఉపవాస వ్రతం:-**

రోజా ఔన్నత్యాన్ని తెలియజేయుచూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు:

"మనిషి చేసే ప్రతి సత్కార్యానికి పది నుండి ఏడు వందల రెట్లు పుణ్యఫలం ప్రాప్తమవుతుంది. కాని రోజాను గూర్చి అల్లాహ్ తాలా ఇలా తెలియ జేయుచున్నాడు. రోజా అంశం ప్రత్యేకమైనది. అది కేవలం నా కోసమే పాటించబడుతుంది. నేనే అందుకు ప్రతిఫలమును. దాసుడు నా కోసం మాత్రమే తన కోరికలను, అన్నపానియాలను మానుకుంటున్నాడు. రోజా పాటించే వ్యక్తి రెండు సందర్భాలలో అత్యంతానందం పొందుతాడు. ఒకటి – ఇఫ్తార్ (ఉపవాస విరమణ) సమయములో, రెండవది – సర్వలోకాల సంరక్షకున్ని సందర్శించి నప్పుడు. రోజా పాటించే వ్యక్తి నోటి నుండి వెలువడే వాసన అల్లాహ్‌కు కస్తూరి సువాసన కన్న ఎంతో ప్రీతికరమైనది. రోజా ఒక డాలు వంటింది. రోజా పాటించూ వ్యక్తి అశ్లీల వాతవరణానికి, అలజడికి, గందర గోళంనకు దూరముండాలి. ఎవరైనా దూషించినచో నేను ఉపవాస వ్రతమును పాటిస్తున్నాని సమాధానం ఇవ్వాలి." (బుఖారి, ముస్లిం)

హజ్రత్ అబూహురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు:

" ఏ వ్యక్తి అయితే పూర్తి విశ్వాస స్పృహతో , ఆత్మ పరిశీలనా భావంతో రమజాన్ రోజాలు పాటిస్తాడో అతను చేసిన పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి."

(బుఖారి, ముస్లిం)

ఆత్మపరిశీలనా భావంతో అనగా ఉపవాస వ్రతాన్ని కేవలం దైవ ప్రసన్నత కోసం పరలోక ప్రతిఫలాపేక్షతో మాత్రమే పాటించాలి. రోజా లక్ష్యానికి వ్యతిరేకమైన పనికి మాలిన విషయము లన్నింటిని విడనాడాలి.

**రోజా లక్ష్యం:**

మనిషిలో దైవభీతిని కల్గించడమే రోజా యొక్క లక్ష్యం. రోజా లక్ష్యాన్ని వివరిస్తూ పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. "మీలో (దైవం పట్ల ) భయభక్తులు జనింప జేయుటకు
ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది."

(బఖ్రాహ్:183)

దైవభీతి పారాయతణను తఖ్వా అంటారు. అంటే అంతరంగములో దేవుని పట్ల నిజమైన భయభక్తులు, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు జనించి పెంపొందే సద్గుణ సంపత్తికి మారుపేరే ఈ తఖ్వా. దేవుని పట్ల అచంచల విశ్వాసంతో పాటు, ఆయన మానవ శ్రేయస్సును కోరే మహొపకారి. అమిత దయామయుడన్న పూర్తి స్పృహా కలిగి ఉన్నప్పుడే మనిషిలో నిజమైన ప్రేమభావన పెల్లుభీకుతుంది. అలాగే దేవుడు దుష్టులను, దుర్మార్గులను కఠినముగా శిక్షించు ఉగ్రుడు అనే స్పృహ కలిగి ఉన్నప్పుడే అంతర్యంలో దైవం పట్ల నిజమైన భయభక్తులు జనిస్తాయి.

**1, రబ్బనా అఘ్ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహాన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**2, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్దనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz